


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 12, పేజీలు - 08

ఆదివారం, మే 5, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ఎన్నికల ఎజెండాగా రిజర్వేషన్ల రద్దు అంశం

### - బీఆర్ఎస్ మౌనం దేనికి సంకేతం.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** పార్లమెంట్ ఎన్నికల్లో గణనీయమైన స్థానాలను గెల్చుకోవాలని గట్టిగా ప్రయత్నిస్తున్న భారత రాష్ట్ర సమితి సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగించే ప్రయత్నం చేసింది. ఆ సెంటిమెంట్ అస్త్రాల్లో ఒకటి హైదరాబాదా. హైదరాబాద్ ను యూటీ చేస్తారని.. దాన్ని అడ్డుకునే శక్తి బీఆర్ఎస్ కే ఉందని కేటీఆర్ ప్రతీ చోటా చెబుతున్నారు అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఎదురవుతుండటంతో ఆ రెండు పార్టీలను దాటి ఓటర్లు బీఆరెస్‌కు ఓటువేసేలా ఈ వ్యూహం పని చేస్తుందని అనుకున్నారు. కానీ ప్రజల్లో దీనిని హాట్ టాపిక్ చేసేలా సఫలం కాలేకపోయారన్న అభిప్రాయం వినిపిసతోంది.

**హైలెట్ అయిన రిజర్వేషన్ల రద్దు అంశం**

బీజేపీ ఒక వైపు రాముడు, మతపరమైన రిజర్వేషన్ల అంశంపై ప్రచారం చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ల రద్దు, రాజ్యాంగ మార్పును ఓటింగ్ ప్రయారిటీగా మార్చాలని ప్రయత్నిస్తోంది. ప్రచారంతో బీఆరెస్ లేవనెత్తుతున్న అంశాలు ఆ పార్టీ ఆశించినంతగా ప్రజల్లో వెళ్లటం లేదు. హైదరాబాద్‌ను యూటీ చేస్తారని బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్‌ను మరికొంతకాలం కొనసాగిస్తారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపిస్తున్నారు. దీని ద్వారా తెలంగాణ సెంటిమెంట్‌ను మరోసారి పెంచి ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేశారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ కు ప్రచారాంశం కొరత స్పష్టంగా కనిపిస్తోంది. లోక్ సభ ఎన్నికలు కావడంతో రాష్ట్ర అంశాలను హైలెట్ చేయలేకపోతున్నారు. జాతీయ అంశాలపై స్పందించలేకపోతున్నారు.

**అసలు బలం తెలంగాణ సెంటిమెంట్ - ఇప్పుడు స్వల్పం**

ప్రచార సభల్లో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు తమకు కలిసొచ్చిన తెలంగాణ సెంటిమెంట్ ఉద్యమకాలం నాటి ప్రచారాంశాలలో భాగమైన కృష్ణా, గోదావరి నదీ జలాల సమస్యలు, రైతులు, ప్రజల సాగు, తాగునీటి సమస్యలు, విద్యుత్తు సమస్యలపై ప్రధానంగా ప్రస్తావిస్తూ వస్తున్నారు. అయితే బీజేపీ, కాంగ్రెస్ ప్రచారాస్త్రాల ముందు బీఆరెస్ లేవనెత్తిన అంశాలు రొటీన్‌గా ఉండటంతో బీఆరెస్ జనాన్ని కదిలించే అంశం ఆ పార్టీ నాయకత్వం అందుకోలేకపోయింది. పార్లమెంటు ఎన్నికల్లో ఉనికి కోసం పోరాడుతున్న బీఆరెస్‌కు ఒక్క సీటు కూడా రాదని కాంగ్రెస్, బీజేపీలు సవాళ్లు చేస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో పార్టీ నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు సహా బడా నాయకులు క్యాడర్ ఒక్కొక్కరుగా పక్క పార్టీల్లోకి వలసలు పోతున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆరెస్‌కు గౌరవప్రదమైన స్థానాలు దక్కకపోతే ఈ వలసలు మరింత పెరుగుతాయన్న బెంగ గులాబీ నాయకత్వాన్ని పీడిస్తున్నదని విశ్లేషకులు

6లో

## జమ్మూలో భారీ ఉగ్రదాడి

### - ఎయిర్‌ఫోర్స్ కాన్వాయ్‌పై కాల్పుల వర్షం



**శ్రీనగర్ (ప్రశ్న న్యూస్)** సార్వత్రిక ఎన్నికల వేళ జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులు పేట్రేగిపోయారు. ఎయిర్‌ఫోర్స్ సిబ్బందికి సంబంధించిన వాహనాల కాన్వాయ్ వెళ్తుండగా ముష్కరులు రెచ్చిపోయారు. పూంచ్ జిల్లాలోని సూరన్‌కోట్ ప్రాంతంలో ప్రయాణిస్తున్న ఎయిర్‌ఫోర్స్ కాన్వాయ్‌పై కాల్పులతో విరుచుకుపడ్డారు. ఈ ఉగ్రదాడిలో నలుగురు ఎయిర్‌ఫోర్స్ సిబ్బందికి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో వెంటనే అప్రమత్తమైన భద్రతా బలగాలు ఉగ్రవాదులపైకి ఎదురు కాల్పులు చేశారు. ఈ క్రమంలోనే ఆ ప్రాంతంలో ఉగ్రవాదులను ఏరివేసేందుకు యాంటీ టెర్రర్ ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే గత ఏడాది సైన్యంపై ఉగ్రవాదులు వరుసగా దాడులకు పాల్పడ్డారు. అయితే ఆ దాడులను భద్రతా బలగాలు కూడా సమర్థవంతంగా తిప్పికొట్టారు. అయితే

6లో

## మీ బిడ్డ భూములిస్తాడు కానీ లాక్కోడు

### - ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై జగన్ క్లారిటీ

- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను ఎన్నికల అస్త్రంగా ఉపయోగిస్తున్న విపక్షాలు
- ప్రతి సభలోనూ ఈ చట్టంపై వివరణ ఇస్తున్న సీఎం జగన్
- హిందూపురం సభలోనూ ఈ చట్టం ప్రస్తావన
- ప్రజలకు వారి భూమిపై పూర్తి హక్కులు కల్పించడమే ఈ చట్టం ఉద్దేశమని సీఎం వెల్లడి




**హిందూపురం (ప్రశ్న న్యూస్)** భూమిమీద సంపూర్ణ హక్కులు రైతన్నలకు కల్పించడమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఉద్దేశమని భూములు లాక్కోవడానికి కాదని వైసీపీ అధినేత జగన్ ప్రకటించారు. మీ బిడ్డ భూములు లాక్కోడని ఇస్తాడని ప్రజలకు హామీ ఇచ్చారు. హిందూపురంలో ఎన్నికల బహిరంగసభలో జగన్ ప్రసంగించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికీ ఐవీఆర్ఎస్ కాల్స్ చేస్తూ దిక్కుమాలిన రాజకీయం చేస్తున్నారు. ?మీ బిడ్డ జగన్ భూములు ఇచ్చేవాడే కానీ భూములు లాక్కునే వాడు కాదు. దిక్కుమాలిన రాజకీయాలు

6లో

## భానుడి భగభగలు

### - రాష్టంలో మరో వారం తీవ్ర ఎండలే




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంపై భానుడు పంజా విసురుతున్నాడు. భారీ ఉష్ణోగ్రతలు ప్రజలు అల్లాడిపోతున్నారు. చాలా జిల్లాల్లో రికార్డు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. వారం రోజుల పాటు వడ గాలులు ఉంటాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రస్తుతం తెలంగాణలోని 10

6లో

## కేసీఆర్ కేంద్రంలో ఏం సంకీర్ణంలో చేరతారు.?

### - ఖమ్మంలో సీఎం రేవంత్ రెడ్డి సవాళ్ల మీద సవాళ్లు

- ఖమ్మం వేదికగా కేసీఆర్, బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు రేవంత్ రెడ్డి సవాల్
- 8వ తేదీలోగా మిగిలిన బకాయిలు చెల్లించే బాధ్యత మాదే
- 9వ తేదీ నాటికి ఒక్కరైతుకు బకాయి ఉన్నా ముక్కు నేలకు రాస్తానని సవాల్
- అందరికీ అందితే కేసీఆర్ క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాస్తారా అని ప్రశ్న
- కేసీఆర్ మా కూటమిలో చేరుతామన్నా చేర్చుకోమని వ్యాఖ్య
- ఇప్పుడు చెప్పుతో ఎవరిని కొట్టాలో కిషన్ రెడ్డి, బండి సంజయ్ చెప్పాలని ప్రశ్న



**ఖమ్మం (ప్రశ్న న్యూస్)** బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. శనివారం ఖమ్మంలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ఆయన

6లో

## వెలుగులోకి మరో భారీ కుంభకోణం

### - జీఎస్టీ రీఫండ్ పేరుతో 100 కోట్ల స్కాం - అధికారుల అరెస్ట్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పెద్ద పెద్ద కుంభకోణాలు జరిగాయంటూ సంచలన ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే అవన్నీ గత ప్రభుత్వంపై ప్రస్తుత సర్కారు చేస్తున్న ఆరోపణలు కాగా ఇప్పుడు మరో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ-బైక్స్ తయారు చేస్తున్న కంపెనీలు జీఎస్టీ రీఫండ్ పేరుతో 100 కోట్ల కుంభకోణానికి పాల్పడినట్టు బయటపడింది. అయితే ఈ కుంభకోణాన్ని మొత్తం ఏడు గ్రూపులు కలిసే చేసినట్టు పోలీసులు

6లో




## జగన్ మానసిక స్థితి గురించి భయమేస్తోంది

- జగన్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్న షర్మిల
- చంద్రబాబుతో చేతులు కలిపానని ఏ ఆధారాలతో చెబుతున్నారని నిలదీత
- చంద్రబాబు చెబితే కాంగ్రెస్‌లో చేరానా? అంటూ ఆగ్రహం
- మరి చంద్రబాబు చెబితేనే జగన్ కోసం పాదయాత్ర చేశానా? అంటూ వ్యాఖ్యలు
- జగన్ కు చంద్రబాబు పిచ్చి పట్టుకున్నట్టుందని ఎద్దేవా

**కడప (ప్రశ్న న్యూస్)** ఏపీ ఎన్నికల పోలింగ్ దగ్గరపడుతున్న కొద్దీ అన్నాచెల్లెలి మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. వైఎస్ వివేకా హత్యకేసుకు సంబంధించి వైఎస్ జగన్, వైఎస్ షర్మిల మధ్య గతకొంతకాలంగా మాటల యుద్ధం నడుస్తోంది. ఎన్నికల ప్రచారంలో షర్మిల ఇదే ప్రధానాస్త్రంగా ప్రచారం సాగిస్తున్నారు. ఇక షర్మిల వ్యాఖ్యలను తిప్పికొట్టే క్రమంలో జగన్ సైతం స్ట్రాంగ్ కౌంటర్లు ఇస్తున్నారు. పచ్చచీర కట్టుకుని ప్రత్యర్థులతో చేతులు కలిపిందంటూ పులివెందుల ఎన్నికల ప్రచారంలో వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి. ఈ క్రమంలోనే టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో తాను కలిసిపోయానంటూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలకు షర్మిల కౌంటర్ ఇచ్చారు. కడప జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైఎస్ షర్మిల, వైఎస్ జగన్ తనపై చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. అలాగే సోదరుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి అద్దం గిఫ్టుగా పంపుతున్నట్లు చెప్పారు. అద్దంలో చూసుకుంటే

6లో



## అమిత్ షాపై కేసు నమోదు

### - చిన్నారులతో ప్రచారం చేయించారనే ఫిర్యాదుతో ఈసీ ఆదేశాలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు సమీపిస్తోన్న వేళ పొలిటికల్ హీట్ నెలకొంటోంది. ఓవైపు రాజకీయ పార్టీల నేతల విమర్శలు, ప్రతి విమర్శలు.. మరోవైపు ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నారంటూ ప్రధాన నేతలపై ఈసీకి ఫిర్యాదులతో పొలిటిక్స్ ఆసక్తికరంగా మారుతున్నాయి. ఇటీవలే మాజీ సీఎం కేసీఆర్ పై సైతం ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ ఆయన ఎన్నికల ప్రచారంపై ఎన్నికల సంఘం 48 గంటల నిషేధం విధించింది. తాజాగా,



నిబంధనలు ఉల్లంఘించారని ఏకంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా పైనే ఈసీ ఆదేశాలతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 1న పాతబస్తీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని ఈసీకి ఫిర్యాదు అందింది. బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత తరఫున క్యాంపెయిన్ నిర్వహించిన సందర్భంలో ఆయన

6లో

## జగన్ కు ప్యాలెస్లు, పేదలకు పూరిళ్లా.?

- కాకినాడలో ప్రజా స్పందన కేక పుట్టిస్తోందన్న చంద్రబాబు
- ఒక్క చాన్స్ అని కరెంటు తీగలను పట్టుకుంటే షాక్ కొడుతుందని అప్పుడే చెప్పానని వెల్లడి
- నా మిత్రుడు పవన్ రియల్ లైఫ్ లో గబ్బర్ సింగ్ అని వ్యాఖ్యలు

**కాకినాడ (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబు కాకినాడ ప్రజాగళం సభలో పాల్గొన్నారు. కాకినాడ ప్రజాగళం సభకు ప్రజల నుంచి వచ్చిన స్పందన చూస్తుంటే కేక పుట్టిస్తోందని అన్నారు. ఇది మనకు అత్యంత కీలక సమయం అని, మే 13వ తేదీన జరిగే పోలింగ్ రాష్ట్ర గతిని మార్చాలని పిలుపునిచ్చారు. సమయం లేదు,



జాగ్రత్తగా ఉండాలి ఇతరులను చైతన్యవంతులను చేయాలి అబద్ధాలకోరు అయిన ఈ సైకో ముఖ్యమంత్రిని ఏం చేయాలి? అంటూ ప్రసంగం ప్రారంభించారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ది మొదటి నుంచీ ఒకటే మాట, వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదు అందరం కలవాల్సిన అవసరం ఉందని చెప్పిన వ్యక్తి పవన్ కల్యాణ్ అని

6లో

## చెరో 8 సీట్లు పంచుకునేలా బీజేపీ, కాంగ్రెస్ ఒప్పందం

### - హరీష్ రావు కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 8 సీట్లలో బీజేపీ గెలిచేలా కాంగ్రెస్, 8 సీట్లలో కాంగ్రెస్ గెలిచేలా బీజేపీ ఒప్పందం చేశాయని బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని సమైక్యవాదులు అంటున్నారని రేవంత్ రెడ్డికి ఆంధ్రా మూలాలున్నాయి. తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన మీట్ ద ప్రెస్‌లో పాల్గొన్న మాజీ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు.

**ఆరు గ్యారంటీలు అమలు చేశాకే ఓట్లు అడగాలి**



6 గ్యారంటీలను అమలు చేశాకే కాంగ్రెస్ ఎంపీ ఎన్నికల్లో ఓట్లు అడగాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

6లో

# సొంత ఇలాకాలో కేటీఆర్‌కు చేదు అనుభవం

## - మహిళా రైతు ప్రశ్నల వర్షం

**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి కేటీఆర్ కు సొంత ఇలాకా సిరిసిల్ల నియోజకవర్గంలో చేదు అనుభవం ఎదురైంది. ఎన్నో ఏళ్లుగా సమస్యలు ఎదుర్కొంటున్నాం, ఇంకెప్పుడు పరిష్కారం చూపిస్తారని ఓ మహిళా రైతు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను నిలదీశారు. త్వరలోనే సమస్యకు పరిష్కారం చూపిస్తామని కేటీఆర్ ఆ మహిళా రైతును సముదాయించే ప్రయత్నం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

### - ఎన్నడు ఇస్తరు.. కేటీఆర్ ను ప్రశ్నించిన మహిళా రైతు

సిరిసిల్ల పరిధిలోని పెద్దూరులో కేటీఆర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మెడికల్ కాలేజీకి ఇచ్చిన వ్యవసాయ భూములపై బోనాల లక్ష్మీ అనే ఓ మహిళా రైతు ఈ సందర్భంగా కేటీఆర్ ను ప్రశ్నించారు. మెడికల్ కాలేజీ కోసం రెండు ఎకరాలు భూమి ఇచ్చానని, అందుకు పరిహారం ఇవ్వలేదని తమకు న్యాయం జరగలేదని కేటీఆర్ ను ఆమె నిలదీశారు. కలెక్టర్ కు చెప్పి న్యాయం చేపిస్తానని కేటీఆర్ ఆమెను సముదాయించే ప్రయత్నం చేశారు. అయితే తన డబుల్ బెడ్ రూం ఇంకెప్పుడు ఇస్తారు అని మహిళా రైతు ప్రశ్నించడంతో కేటీఆర్ అవాక్కయ్యారు. గవర్నమెంట్ కు భూమి ఇస్తే కచ్చితంగా ప్లాట్ వస్తుందని, ఆందోళన చెందవద్దన్నారు. మార్కెట్లో వసతులు, సెక్యూరిటీ సరిగ్గా లేవని.. తమను బెదిరిస్తున్నారని మహిళా రైతు కేటీఆర్ కు చెప్పి వాపోయారు. సిరిసిల్లలోని స్థానిక రైతు బజార్‌లో కేటీఆర్ ఎన్నికల ప్రచారం నిర్వహించగా కూరగాయలు అమ్ముకునే రైతులు కేటీఆర్ దృష్టికి పలు సమస్యల్ని తీసుకువచ్చారు. మార్కెట్లో ఎండకు తట్టుకోలేకపోతున్నామని, చలువ పందిర్లు ఏర్పాటు చేయాలని కోరారు. వేసవి కాలం కనుక తాగునీరు సైతం అందించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే చాలని కోరారు. 24 గంటల్లో తాత్కాలికంగా ఏర్పాట్లు చేసి, త్వరలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

### - గుడి ముఖ్యమైతే కేసీఆర్ ఎప్పుడో యాదాద్రి ఆలయం కట్టారు



పేదల కోసం కొట్లాడే వాళ్లకు మాట్లాడే వాళ్లకు ఓటేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో సిరిసిల్ల వాళ్లు కూడా ఓట్లేస్తే బీజేపీ వాళ్లు ఏం చెబుతున్నారు. రాముడి గుడి కట్టినం, మాకు ఓటేయండి అంటున్నారు. అయితే కేసీఆర్ యాదాద్రిలో అద్భుతమైన ఆలయం కట్టలేదా, అభివృద్ధి చేయకుండా ఓట్లు అడిగే వాళ్లకు ఓట్లు వేయవద్దన్నారు. రోడ్లు వేసినం, కాలేజీలు తెచ్చినం, నీళ్లు ఇచ్చినం, రాజన్న సిరిసిల్ల చేశామన్నారు. నవీన శిల్పులతో అద్భుతమైన శిల్పకళతో యాదాద్రిలో గుడి కట్టడం మాత్రమే కాదు, ఆధునిక దేవాలయాల్లాంటి ప్రాజెక్టులు కట్టి వాటికి దేవుళ్ల పేర్లే పెట్టామని గుర్తుచేశారు. రాజరాజేశ్వర సాగర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ అని పేర్లు పెట్టాం. కొందరు మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారు. హిందువు అయితే మాకు ఓటేయండని బీజేపీ వాళ్లు అంటున్నారు. వాళ్లు రాకముందు హిందువులు లేరా, దేవుళ్లు లేరా అని ప్రశ్నించారు. బండి సంజయ్ అనే వ్యక్తి ఎన్నికల తరువాత ఒక్కసారి కూడా కనిపించలేదని, ఆయనకు మళ్లీ ఓట్లు ఎందుకు వేయాలని కేటీఆర్ ప్రశ్నించారు. అకౌంట్లు తెరిస్తే ఖాతాల్లో లక్షల రూపాయల ధనం వేస్తామన్న ప్రధాని మోదీ ఏం చేశారు. రాజధర్మం పాటించి ప్రభుత్వం పేదలను పట్టించుకోవాలి కానీ మతం పేరిట రాజకీయాలు చేయడం తగదన్నారు.

# మొబైల్ స్నాచింగ్ కి పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



**ఓల్డ్ బోయిన్పల్లి (ప్రశ్న న్యూస్)** ఇద్దరు పేరుమోసిన నేరస్థులను పట్టుకున్నారు. రంజిత్ సింగ్ నాగమ్మ ఆలయానికి ఎదురుగా, కొయ్య బస్తీ వద్ద వెల్డింగ్ పని, నాగమ్మ దేవాలయం పక్కన, హరిజ్జన్ బస్తీ, హస్మంత్‌పేట్, చితారి భరత్ గంగపుత్ర సంగం, నల్ల పోచమ్మ గుడి దగ్గర, హస్మంత్‌పేట్ 2024న అరెస్టు చేశారు. వి.సర్దార్ నాయక్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయినపల్లి క్రైమ్ టీం రంజిత్‌తో పాటు అతని సోదరుడు శ్రీను. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్‌లలో భరత్ తిరుగుతూ వయసు పైబడిన వారిని/ఇతరులను లక్ష్యంగా చేసుకుని చుట్టుపక్కల ప్రాంతాలను తనిఖీ చేసి, నడిచేవారి/ఇతరుల చేతుల్లోంచి సెల్‌ఫోన్‌ను దోచుకుని, ఘటనా స్థలం నుంచి వేగంగా వెళ్లి, తర్వాత పారవేయడానికి వారి వద్ద ఉంచిన సెల్‌ను దొంగిలించారు. నిందితుడు ఏ1 రంజిత్ గతంలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 15 ఆస్తుల కేసుల్లో అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో పట్టుబడ్డాడు.

# శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్వామివారి ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఫౌండర్ చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో వేద పండితులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత నవ కళాశాభిషేకం, విశ్వక్సేన పూజ, పుణ్యావచనం, రక్షాబంధనం, అఖండ జ్యోతి స్థాపన, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠ, ఆలయ ఫౌండర్ చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా సుదర్శన నరసింహయాగం ప్రారంభమైంది. ఈ నాలుగు రోజులు శ్రీ శ్రీ శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యం అన్నదాన కార్యక్రమం, కేర్ హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.

# ఎమ్మెల్యే పర్యటన సాక్షిగా కొట్టుకున్న వైసీపీ నేతలు

- మాచవరం లో వైసీపీ నేతలుకుమ్ములాటలు
- ఎమ్మెల్యే సాక్షిగా వైసీపీలో కుమ్ములాటలు
- కర్రలతో ఇరువర్గాలు దాడి ఘర్షణ
- అధికార పార్టీలో తారాస్థాయికి చేరిన
- సొంత పార్టీలోనే ఎమ్మెల్యేకు అసమతి సెగ
- ప్రచారం అర్ధాంతరంగా ముగిసిన ప్రచారం
- వెనుదిరిగి వెళ్లిపోయిన ఎమ్మెల్యే
- రాళ్లతో కర్రలతో పరస్పరదాడి పలువురికి గాయాలు







**ఓజిలి (ప్రశ్న న్యూస్)** అధికార పార్టీ నేతల్లో కలవరం మొదలైంది. వైసీపీలో నెలకొన్న వర్గపోరుతో ఎక్కడికక్కడ ఆ పార్టీ నాయకులు రెండుగా విడిపోయారు. వైసిపి పార్టీలో వైసిపి పార్టీలో మాచవరం గ్రామంలో వైసీపీలోనే కొంతమంది నాయకులు ఎదురుదాడికి దిగి పరస్పరం కర్రలతో రాళ్లతో దాడికి దిగి ఎమ్మెల్యే సాక్షిగా గొడవలు ముదిరి పాకానపడ్డాయి. శనివారం మాచవరంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా స్థానిక వైకాపా నాయకులుపిండుకూరు మధు రెడ్డి ఒక వర్గం మరో నాయకుడు పిండుకూరు పుల్లారెడ్డి మరొక వర్గం రెండు వర్గాలుగా చీలిపోయి ఎమ్మెల్యే సాక్షిగా పరస్పర దాడులకు తెగబడ్డారు. నువ్వెంత అంటే నువ్వెంత అంటూ ఎమ్మెల్యే మా ప్రచారానికి మొదటి రావాలని అని కోరగా మరో వర్గం మాకే మొదటి రావాలని మరో వర్గం వాదోపవాదాలు జరగగా ఇరు వర్గాలు తోపులాటలతో మొదలై చిలికి చిలికి దాడులకు దారితీసాయి. దీంతో స్థానిక ఎమ్మెల్యే అసహనం వ్యక్తం చేసి ప్రచారం మధ్యలోనే వెనుతిరిగి వెళ్ళిపోయారు. ఎమ్మెల్యే వెళ్లిన వెంటనే ఇరు వర్గాలు రోడ్లపై కొచ్చి రాళ్లతో కర్రలతో దాడులకు తెగబడ్డారు. ఈ సంఘటనలో పరువురికి గాయాలయ్యాయి. స్థానిక ప్రజలు మండలం లో కొందరు నాయకులను శాపనార్థాలు పెట్టి నీవల్ల మేము నాశనం అయిపోయామని మా గ్రామానికి వస్తే తరిమి తరిమి కొడతామని ఘాటుగా హెచ్చరించారు. మీలాంటి గొడవలు పేటే నాయకులు ఉండబట్టి ఓజిలి మండలంలోని ఏ గ్రామాల్లో చూసిన నాయకులు కార్యకర్తల్లో గొడవలు పెట్టించి. మీరు లబ్ధి పొందాలని చూస్తున్నారని మీలాంటి అసమర్ధ నాయకుల వల్ల వైసిపి పార్టీ దిగజారి పోయిందని శాపనార్థాలు పెట్టారు. ఈ గొడవల్లో పలువురు నాయకులు ఇరు వర్గాలను పిలిచి సర్ది చెప్పి పంపించారు. ఇలాంటి చిన్న చిన్న గొడవల వల్ల వైసిపి పార్టీకి రానున్న ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తాయని పార్టీలో అంతర్గత పోరు తారాస్థాయికు చేరుకుని పార్టీ నష్టపోవడానికి కొందరు మండల నాయకులు వల్లేనని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలువురు స్థానిక ప్రజలు ఎమ్మెల్యే ప్రచారంలో స్థానిక మహిళ సర్పంచ్ కి అవమానం జరగడం లడ్డు ఆమెను కించపరిచేలా మాట్లాడడం దానికి ప్రజల్లో అక్కడ స్థానిక ప్రజల్లో ఆగ్రహం వ్యక్తం అయింది. గ్రామంలో ప్రజా ధారణ ఉన్న నాయకుడను వదిలేసి ప్రజాధరణ లేని వ్యక్తిని నాయకులు ప్రోత్సహించడంపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక సర్పంచ్ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని మా తమ సమస్యలు వారి సమస్యలను పరిష్కరిస్తూ వారికి వెన్నుదన్నుగా ఉన్న నాయకురాలని ఆమెను అవమానపరచడం మండల నాయకులకు తగదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని ప్రజా ధారణ ఉన్న నాయకులను ప్రోత్సహించి అభివృద్ధికి ఎవరు పాటుపడుతున్నారు వాళ్లనే ఆదరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# కేటీఆర్ రోడ్ షో ను విజయవంతం చేయండి

**: ఎండి.ముస్తాక్**



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** నేడు ఉప్పల్లో జరగబోయే కేటీఆర్ రోడ్డు షోను విజయవంతం చేయాలని రామంతపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎండి ముస్తాక్ అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, కేటీఆర్ అభిమానులు, మహిళా సోదరీమణులు, ప్రజలంతా తరలివచ్చి కేటీఆర్ రోడ్ షో ను విజయవంతం చేయాలని, జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించవలసింది గా కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి పార్టీల నాయకులను మల్కాజిగిరి ప్రజలు నమ్మరని, అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని, బిజెపి పార్టీ నాయకులు మల్కాజిగిరి ప్రజలకు చేసింది ఏమీ లేదని, మల్కాజిగిరి ప్రాంతంలో బిజెపి పార్టీ లో పోటీ చేసేందుకు నాయకులు లేరని, హుజురాబాద్ లో ఓడిపోయిన ఈటల రాజేందర్ ను ఇక్కడ పోటీకి పెట్టారని, ప్రచారంలో ఎక్కడ వెళ్లిన రాగిడి లక్ష్మారెడ్డికి ప్రజలు జేజేలు పలుకుతున్నారని, ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన స్థానిక నాయకుడు లక్ష్మారెడ్డి అని ఈ సందర్భంగా ముస్తాక్ అన్నారు.

# తండ్రి కోసం తనయుడి ప్రచారం

## - నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో తండ్రి కోసం తనయుడి ప్రచారం నిజాంబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కారు గుర్తుకు ఓటేయాలని ఆయన కొడుకు ధర్పల్లి జెడ్పీటిసి బాజిరెడ్డి జగన్ చల్లగరిగే గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద ప్రచారం నిర్వహించారు. టి ఎస్ ఆర్ టి సి చైర్మన్ గా ఒక రూపాయి జీతం తీసుకోకుండా నిస్వార్థంగా పనిచేసిన బాజిరెడ్డి గోవర్ధన్ కు ఓటు వేసి ఎంపీగా గెలిపించాలని ఆయన కోరారు.

# ఆయన అదృష్టవంతుడు ఆయన ఎక్కడ ఉంటే అక్కడ మంచే



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో నేను గెలవకపోయినా రైతుల వరికి బోనస్ ఇస్తాము పోయిన సారి భూపతి రెడ్డి ఎమ్మెల్యేగా ఓడిపోఇందు ప్రభుత్వం రాలేదు, ఆయన గెలిచిండు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. ఆయన అదృష్టవంతుడు ఆయన ఎక్కడ ఉంటే అక్కడ మంచే జరుగుతుంది అని నాకు చెప్పి ఎంపీ కి పోటీ చేయించింది మన భూపతి రెడ్డి నేను గెలిచిన ఓడిన భూపతిరెడ్డి చలువే. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్పల్లీ లో కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, అరికేలా నరసారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, కేశ వేణు దర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు, మనోహర్ రెడ్డి, సుభాష్, చంద్ర శేఖర్ గౌడ్ , ముప్ప గంగారెడ్డి పాల్గొన్నారు కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# మాజీ గవర్నర్ తమిళ్ సై ను సన్మానించిన యూత్ ఐకాన్ భువన్ కుమార్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర మాజీ గవర్నర్ తమిళ్ సై ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో శాలువతో ఘనంగా సత్కరించిన యూత్ ఐకాన్ భువన్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పదవికి రాజీనామా చేసి ఇటీవలే బిజెపి పార్టీలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో బీజేపీ లో చేరిన తమిళసై బిజెపిలో చేరిన తర్వాత మొట్టమొదటిగా మెదక్ పట్టణంలో బిజెపి కార్యకర్తల సమావేశంలో పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు తదుపరి యూత్ ఐకాన్ భువన్ కుమార్ వారిని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ మోహన్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం

**- సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య - ఓజిలిలో వైసీపీ ఎన్నికల ప్రచారం**

**- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సంజీవయ్యకు మంగళ వాయిద్యాలతో కర్పూర హారతులతో పూల వర్షం కురిపిస్తూ**

**- ఘన స్వాగతం పలికిన వైకాపా నేతలు - ఎమ్మెల్యే సంజీవయ్యకు అడుగడుగున మహిళలు నీరాజనాలు**







**ఓజిలి (ప్రశ్న న్యూస్)** ఓజిలి మండలంలోని కొత్త చెరువు, అత్తివరం, కుందాం, తిరుమలపూడి, ముమ్మాయపాలెం, మనవాలి, గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగాఎమ్మెల్యే సంజీవయ్యకు మంగళ వాయిద్యాలతో కర్పూర హారతులతో పూల వర్షం కురిపిస్తూ వైకాపా నాయకులు కార్యకర్త అభిమానులు మహిళలు పెద్ద సంఖ్యలో ధన స్వాగతం పలికారు.పేద, బడుగు ,బలహీన , వర్గాల వారికి సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే మళ్లీ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి గా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని సూళ్లూరుపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ఓజిలి మండలంలో కొత్తచెరువు సర్పంచ్ మహేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో అత్తివరం వైకాపా నాయకులు జరుగమల్లి బాబు రెడ్డి, పాల్చూరు చంగయ్య , కుందాం కుందం సొసైటీ అధ్యక్షులు రాజారాం రెడ్డి, మహిళ అధ్యక్షురాలు పాకనాటి ప్రవీణ, ఎంపీటీసీ సభ్యులు శేఖర్ , ఈశ్వర్ రాజు రామచంద్రరాజు ,తిరుమల పూడి సర్పంచ్ యాకసిరి గోపాలయ్య, ముమ్మాయపాలెం సర్పంచ్ శంకు సుజాత, వైకాపా సీనియర్ నాయకులు శంకు మహేంద్ర , వైకాపా సీనియర్ నాయకులు పెంచలయ్య మనవాలి వైకాపా సీనియర్ నాయకులు వేణు రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల 13వ తేదీ జరుగు సార్వత్రిక ఎన్నికలలో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి నన్ను ఎమ్మెల్యే గాను ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే జగన్మోహన్ రెడ్డి మళ్లీ సీఎం అయితేనే సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రవీంద్ర రాజు, ఎంపీపీ అరుణారెడ్డి, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి, దేశీ రెడ్డి మధుసూదన్ రెడ్డి,వైఎస్ఆర్సిపి నాయకులు జరుగుమల్లి బాబు రెడ్డి, రాజారాం రెడ్డి, మధు రెడ్డి ,పాల్చూరు పెద్ద చెంగయ్య యాదవ్, సర్పంచ్ గోపాలయ్య, మహేంద్ర, వేణు రెడ్డి, రాజారెడ్డి రఘు రామరాజు, వెంకట సుబ్బరాజు , ముమ్మడి సుబ్బారావు యాదవ్,దామోదర్ రాజు, జె సి ఎస్ ఖాదర్ బాషా, అనిల్ యాదవ్ బట్ట పృథ్వీ కృష్ణ యాదవ్,కె.బాబు, లెక్కల ప్రసాద్ నాయుడు, సుబ్బానాయుడు,పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు,

# తెలంగాణలో 10 నుండి 12 ఎంపీ సీట్లు గెలిపించండి

**- ఏడాదిలోపు తెలంగాణకు సేవచేసే అవకాశం కేసీఆర్‌కు వస్తుంది - కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు పొలిటికల్ టూరిస్ట్ లు**

**- మల్కాజ్‌గిరి ఎంపీగా రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించండి - షాపూర్‌నగర్ రోడ్‌షోలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్**





**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రజలు త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 10 నుండి 12 బీఆర్ఎస్ ఎంపీలను గెలిపిస్తే రాష్ట్ర రాజకీయాలను కేసీఆర్ శాసిస్తారని, తిరిగి కేసీఆర్ ప్రజలకు సేవచేసే అవకాశం వస్తుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ వ్యాఖ్యానించారు. మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్‌నగర్ చౌరస్తా వద్ద రోడ్‌షో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్‌తో పాటు స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులు పాల్గొన్నారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్‌లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా ఇతర పార్టీలకు ఇవ్వలేదని, దీంతో కేసీఆర్‌పై హైదరాబాద్ నగరవాసుల అభిమానం ఏమేరకు ఉందో అర్థమవుతుందని, దురదృష్టవశాత్తు తెలంగాణ జిల్లాల్లో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మి కాంగ్రెస్ ఓట్లు వేశారని, ఇప్పటికీ కూడా చాలామంది కేసీఆర్ సీఎంగా లేరని బాధపడుతున్నారని పేర్కొన్నారు. 12 ఎంపీ సీట్లు గెలిపిస్తే కేసీఆర్‌కు మళ్లీ సేవచేసే అవకాశం వస్తుందన్నారు. పదేళ్లలో మోడీ తెలంగాణకు ఇచ్చిందేం లేదని, పదేళ్ల సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, రైతుబంధు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుభీమా, పెన్షన్లు, వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని, ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, దేవాలయాల అభివృద్ధి, ఆధునిక దేవాలయయాలు కట్టించాడని పేర్కొన్నారు. ప్రధాని మోడీ ముస్లింలను అవమానపరిచేవిధంగా మాట్లాడుతున్నారని, హైదరాబాద్‌లో బీజేపీని గెలిపిస్తే విశ్వనగరం విషనగరంగా మారుతుందని, హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెట్టేవిధంగా బీజేపీ తీరు ఉంటుందని ప్రజలకు సూచించారు.

హిందూ, ముస్లిం, క్రిస్టియన్ ఎవరైనా ఎవరైనా, మతం ఏదైనా, వారిని కాపాడుకోవడమే లక్ష్యంగా మాజీ సీఎం కేసీఆర్ పనిచేశారన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయలేదని, బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్‌కు కొత్త కొత్త పరిశ్రమలను తీసుకువచ్చాం కానీ కాంగ్రెస్ ఏర్పడిన నాటి నుండి కొత్తగా పరిశ్రమలు రావడం లేదని, ఉన్న పరిశ్రమలు కూడా వేరే రాష్ట్రాలకు తరలివెళ్తున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డికి కొత్త పరిశ్రమలు తెచ్చే తెలివి లేదని, ఉన్న పరిశ్రమలను కూడా కాపాడుకునే తెలివి లేదని విమర్శించారు. కరెంటు బాగుంటేనే పరిశ్రమలు నడుస్తాయని తద్వారా కార్మికులకు ఉపాధి లభిస్తుంది. కానీ కాంగ్రెస్ హయాంలో కరెంటు కోతలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చీకటి ఒప్పందం చేసుకున్నాయని ఆరోపించారు. మల్కాజ్‌గిరిలో బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు ఇద్దరు కూడా పొలిటికల్ టూరిస్టులే అని, వారు ఓడితే మళ్లీ వారి సొంత ఊళ్లకు వెళ్లిపోతారని పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్‌లో ఏ గల్లికి పోయినా ఎమ్మెల్యే వివేక్ నేతృత్వంలో అభివృద్ధి కనబడుతుందని, తెలంగాణలోనే అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే వివేక్‌ను గెలిపించినందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. స్థానికుడైన మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో గతంలో పురపాలక శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ కుత్బుల్లాపూర్‌కు వేలకోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడంతోనే ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి చేసుకున్నామని, అందుకే కుత్బుల్లాపూర్ ప్రజలు తెలంగాణలోనే 85వేల ఓట్ల అత్యధిక మెజార్టీతో తనను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మి మోసపోవద్దని, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే వివేకానంద్ కోరారు. అనంతరం ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దన్నారు. గతంలో రేవంత్‌రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే మల్కాజ్‌గిరికి ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. తాను గత 25 ఏళ్లుగా ప్రజాక్షేత్రంలో ఉంటూ సేవ చేస్తున్నానని తనను గెలిపిస్తే మల్కాజ్‌గిరి అభివృద్ధి చేస్తానని రాగిడి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

# కాజీపేట బస్టాండ్ నిర్మాణం అతి త్వరలో నెరవేరుస్తా

**- ఎమ్మెల్యే నాయిని**

**కాజీపేట(ప్రశ్న న్యూస్)** కాజీపేట ప్రజలు కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శనివారం కాజీపేట మీడియా పాయింట్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే హన్మకొండ డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రజలను కోరారు. కాజీపేట పట్టణ అభివృద్ధి విషయంలో బి ఆర్ ఎస్, బి జె పి పార్టీలు గత పది ఏళ్లుగా నిర్లక్ష్యం చేశాయని కాంగ్రెస్ ప్రభుత్వం 25 ఏళ్ల క్రితం నాటి స్థానిక ఎమ్మెల్యే పివి రంగారావు హయాంలో చేసిన అభివృద్ధి మాత్రమే ఉన్నదని మళ్లీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే అభివృద్ధి జరుగుతుందని గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సుమారు నాలుగు నెలల్లోనే కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించామని, పనులు కూడా జరుగుతున్న తీరు స్థానిక కాజీపేట ప్రజలు గమనిస్తున్నారని, ఇచ్చిన మాటకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే కట్టుబడి ఉంటుందని, గత బిఆర్ఎస్ పాలనలో కాజీపేట పట్టణ అభివృద్ధిని పట్టించుకోలేదని ఈ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యని గెలిపిస్తే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు నాంది పలుకుతుందని, తద్వారా రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాజీపేట రైల్వే డివిజన్ కేంద్రం చేసుకొనుటకు పునాది వేసినట్లు అవుతుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్రెడ్డి పేర్కొన్నారు.కాజీపేట ప్రజల చిరకాల వాంఛ కాజీపేట బస్టాండ్ అతి తొందరలోనే నెరవేరుస్తానని గతంలో కాజీపేట బస్టాండ్ ఉద్యమం పేరుతో ఎమ్మెల్యేలు, మంత్రులుగా అయిన వ్యక్తులు నాడు పట్టించుకోలేదని నేను నా ఆధ్వర్యంలో అతి త్వరలో కాజీపేట బస్టాండ్ కల నెరవేరుస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాజీపేట చౌరస్తా అభివృద్ధి, ఉత్తర, దక్షిణాది రాష్ట్రాలకు వారధిగా ఉన్న కాజీపేట జంక్షన్ అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నానని కృత నిశ్చయంతో ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి మాట నిలబెట్టుకుంటామని లేనియెడల మళ్లీ కాజీపేట ప్రజలను ఓట్లు అడగనన్నారు.కాజీపేట చౌరస్తా నుండి సోమిడి రోడ్డు పనులు ఎన్నికల నోటిఫికేషన్ ముందే ప్రారంభించామని పనులు కూడా నడుస్తున్న విషయం ప్రజలు గమనిస్తున్నారని సెంట్రల్ లైటింగ్ ద్వారా రోడ్డు పూర్తి చేయడం జరుగుతుందని వరంగల్ పట్టణ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ ద్వారా చేస్తున్నామని గత ప్రభుత్వం విజన్ లేకుండా మాస్టర్ ప్లాన్ అమలు చేయకుండా ఇష్టానుసారంగా వరంగల్ పట్టణాన్ని ముక్కలు చేసి వరంగల్ చరిత్రను సర్వనాశనం చేశారని తెలిపారు.బి ఆర్ ఎస్, బి జె పి నాయకులు, అభ్యర్థులు చెరువులను, కుంటలను, నాళాలను కబ్జాలు చేసి వరంగల్ పట్టణాన్ని దోచుకున్నారని మతం పేరుతో ఒక పార్టీ, ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొడుతూ మరో పార్టీ ఓట్లను దండుకున్నారని, 10 సంవత్సరాలు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వారి అభివృద్ధికి



మాత్రమే ఉపయోగించారని కాజీపేట పట్టణ అభివృద్ధిని విస్మరించారన్నారు. ఆదివారం కాజీపేట పోలీస్ స్టేషన్ సమీపంలో సోమిడి రోడ్ ఆటో స్టాండ్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య కార్నర్ మీటింగ్ లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో స్థానిక కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలి, ఎలకంటి రాములు, మాజీ కార్పొరేటర్లు గుంటి కుమారస్వామి, సుంచు అశోక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహమ్మద్ అంకుస్, టిపిసిసి మాజీ కార్యదర్శి సయ్యద్ రజాలి, డివిజన్ అధ్యక్షులు షేక్ హస్గర్, పాలడుగుల ఆంజనేయులు, పోగుల సంతోష్, గజపాక రమేష్, సీనియర్ నాయకులు మేకల ఉపేందర్, పసునూరి మనోహర్, క్రాంతి భరత్, తదితరులు పాల్గొన్నారు.

# ఒక అవకాశం ఇస్తే పెందుర్తి నియోజకవర్గంని అభివృద్ధి చేసి చూపిస్తాను

**- స్వతంత్ర అభ్యర్థి గుంటూరు**




**పరవాడ** పెందుర్తి స్వతంత్ర అభ్యర్థి గుంటూరు వెంకట నరసింహమూర్తి శుక్రవారం సాయంత్రం 96 వార్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న ప్రతి సమస్య నాకు తెలుసని తెలిసిన వెంటనే అంచులుగా పరిష్కరిస్తానని అన్నారు.పెందుర్తిలో రాజన్న పేరుతో ఇల్లుల నిర్మాణాన్ని చేపడతామని తెలిపారు. ఈ నియోజకవర్గంలో మా నాన్నగారికి మంచి పేరు ఉందని ఆ పేరు ప్రఖ్యాతలను నేను నిలబెడతానని హామీ ఇచ్చారు. నిత్యవసరదరలు అలాగే పన్నులు బారాలతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని తనని ఎమ్మెల్యేగా గెలిపిస్తే అసెంబ్లీలో అటువంటి సమస్యలపై ప్రస్థావన తేవాలంటే నిజాయితీగా ఉన్న వ్యక్తి ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జబర్దస్త్ కమెడియన్ బుల్లెట్ భాస్కర్ మాట్లాడుతూ మంచి వ్యక్తులు అసెంబ్లీకి వెళ్తే మన సమస్యలు పరిష్కారం అవుతాయని అటువంటి వ్యక్తులను అసెంబ్లీకి పంపించే బాధ్యత ప్రతి ఓటర్ పై ఉందని అలాగే ఓటును ఎవరు అమ్మకొవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు వెంకట్ నరసింహ సతీమణి భారతి , అధిక సంఖ్యలో గుంటూరు అభిమానులు పాల్గొన్నారు.

# రాక్షసులు ఎన్ని కుట్రలు చేసిన గెలిచేది ధర్మమే

**- కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యర్థులను ఓడించేందుకు ఎన్ని కుట్రలు చేసినా గెలిచేది ధర్మమేనని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు

తాడేపల్లిగూడెం మండలం తాళ్లపాలెం, ఉప్పరగూడెం, దండ గర్ర, లింగారాయుడు గూడెం, అమృతపురం, ఇటుకుల గుంట, మెట్ట ఉప్పరగూడెం గ్రామాల్లో శుక్రవారం రాత్రి టిడిపి జిల్లా అధ్యక్షుడు రామరాజు, నియోజకవర్గ టీడిపి అధ్యక్షుడు వలవల బాబ్జి, బిజేపి అధ్యక్షుడు ఈతకోట తాతాజీ కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ తనను ఓడించేందుకు అవినీతి నేత కుట్రలు పన్నుతున్నారని, పార్టీని పోలిన పార్టీని, బొలిశెట్టి శ్రీనివాస్ ను పోలిన మరో పేరును బరిలో నిలిపారని ఈ కుట్రలన్నింటిని ప్రజలే కుట్రతో తిప్పి కొడతారన్నారు. అదికారంలో ఉన్నంత సేపు ప్రజా శ్రేయస్సు మరిచి అవినీతికి ప్రాధాన్యం ఇచ్చిన రాజకీయ రౌడీని ప్రజలు తరిమి కొడతారన్నారు. జగన్ అరాచకాలకు అంతం పలికే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. రాబోయేది కూటమి ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# దోచుకొనేవారిని వదిలేది లేదు

**రాంచీ :** జార్ఖండ్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ తోపాటు జేఎంఎం పార్టీపై విరుచుకుపడ్డారు. రిజర్వేషన్ల నుండి అవినీతి వరకు అన్ని సమస్యలపై ప్రధాని మోడీ లోహర్దగాలో ప్రతిపక్షాలను మరోసారి టార్గెట్ చేశారు. జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ అవినీతిపై విరుచుకుపడ్డారు. ప్రజా ధనం దోచుకునే వారిని వదిలిపెట్టబోమని, కటకటాల వెనక్కి వెళ్లాల్సిందేనని అన్నారు. దీంతో పాటు, అవినీతిని నిర్మూలించడమే మా ధ్యేయమని, అయితే అవినీతిపరులను రక్షించడమే ప్రతిపక్ష పార్టీల ధ్యేయమని ప్రధాని ఎద్దేవా చేశారు.రానున్న ఐదేళ్లలో అవినీతిపరులను మరింత కఠినంగా శిక్షిస్తామని మరోసారి ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పేదలకు ఉచిత రేషన్ పథకంతో అదుకుంటుంటే, కాంగ్రెస్ ఇబ్బంది పడిందని ప్రధాని మోదీ అన్నారు. కానీ పేదలకు ఉచిత రేషన్ పథకం కొనసాగుతుందని మోదీ హామీ ఇచ్చారు. లోహర్దగా, ఖుంటి వంటి గిరిజన ప్రాంతాలను కాంగ్రెస్ వెనుకబాటుకు గురి చేసిందని, అయితే ఈ ప్రాంత వాసుల ఆకాంక్ష జిల్లాగా మార్చామని ప్రధాని మోదీ అన్నారు. అలాంటి ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు మా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ప్రధాని చెప్పారు. నేను బతికి ఉన్నంత కాలం దళిత, గిరిజనుల సంక్షేమం కోసం పాటుపడుతూనే ఉంటానని ప్రధాని మోదీ స్పష్టం చేశారు..60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ దేశానికి బంధుప్రీతి, అవినీతి మాత్రమే ఇచ్చిందని ప్రధాని అన్నారు. ఇక కాంగ్రెస్ అనుసరించిన మార్గం బుజ్జగింపు, ఓటు బ్యాంకు రాజకీయాల. కాంగ్రెస్‌కి ఒకే ఒక్క ఓటు బ్యాంకు అంటే అది ముస్లిం ఓటు బ్యాంకు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ అనుసరిస్తున్న ఈ విధానం వల్ల అందరూ తీవ్రంగా నష్టపోయారన్నారు. నేడు పీఎఫ్ఐ వంటి నిషేధిత గ్రూపులు తమ రాకెట్లు నడుపుతూ మోసం చేస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. భూమి కోసం గిరిజన కూతుళ్లను హింసిస్తున్నారు. మోదీకి వ్యతిరేకంగా ఓటేయాలని ప్రతిపక్ష కూటమికి చెందిన నిషేధిత గ్రూపులు చెబుతున్నాయని అన్నారు. బ్రదర్, లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ విన్నాను, ఇప్పుడు మోదీకి వ్యతిరేకంగా జిహాద్‌కి ఓటు వేయండి.. ఏదైనా చేయండి, అంటూ ప్రచారం చేస్తున్నారని, ఇలాంటి వాటికి భయపడేదీ లేదన్నారు ప్రధాని మోదీ.గతంలో పాలమూలో రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, భారత కూటమిని ప్రధాని మోదీ టార్గెట్ చేశారు. ఎస్సీ-ఎస్టీ-ఓబీసీల రిజర్వేషన్లను తొలగించాలని కూటమి కోరుతుందన్నారు. మన రాజ్యాంగాన్ని రూపొందిస్తున్నప్పుడు భారతదేశంలో మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వబోమని రాజ్యాంగ నిర్మాతలు నిర్ణయించారని, కానీ ఇప్పుడు కాంగ్రెస్-జేఎంఎం, ఆర్జేడీలు గిరిజనులు, వెనుకబడిన తరగతులు, దళితుల రిజర్వేషన్ కోటాలో కోత పెడుతున్నారని అన్నారు.ః ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వాలని కోరుతున్నారు. వారి సాగనివ్వనని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# జగన్ కోసం సిద్ధం... ఇంటింటికి ప్రచారం

**విజయవాడ :** గన్ కోసం సిద్ధం" పేరుతో వైసీపీ చేపట్టిన కొత్త ప్రచారం ఇవాళ ప్రారంభమైంది. పోలింగ్ బూత్‌లో ఉన్న లబ్ధిదారులను నేరుగా వెళ్లి కలిసి వారికి ప్రభుత్వం నుంచి అందిన సాయం వివరిస్తూ మరోసారి జగన్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేయడమే దీని కార్యక్రమం ఉద్దేశం. రాష్ట్రవ్యాప్తంగా దీన్ని వైసీపీ కార్యకర్తలే ముందుకు తీసుకెళ్లబోతున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మొదటి రోజు సుమారు 9 లక్షల మంది కార్యకర్తలు, క్యాంపెయినర్లు ప్రతి ఇంటికీ వెళ్లి వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేస్తున్నారని పార్టీ ప్రకటించింది. వివిధ పథకాల్లో లబ్ధి పొంది పార్టీకి సేవ చేస్తున్న వారిని స్టార్ కంపెయినర్లగా నియమించుకుంది వైసీపీ. వారి ద్వారా పార్టీ విధానాలు బూత్ స్థాయి ఓటర్ల వద్దకు తీసుకెళ్తోంది. ఓ వైపు జగన్ రాష్ట్రంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మరోవైపు అభ్యర్థులు నియోజకవర్గాన్ని చుట్టేస్తున్నారు. ఇప్పుడు కార్యకర్తలను ఇంటింటికీ పంపిస్తున్నారు. ఇలా మూడు పద్దతుల్లో ఓటర్లను ఆకర్షించే పనిలో ఉంది వైసీపీ. జగన్ కోసం సిద్ధం అంటూ వీళ్లు 47వేల బూత్‌లలోని ఇంటింటికీ తిరుగుతారు. ప్రతి కుటుంబాన్ని కలుసుకుంటారు.ఇలా ఇంటింటికీ వెళ్తూ గత ఐదేళ్లలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ఆ కుటుంబానికి జరిగిన లబ్ధి, మళ్లీ గెలిపించుకుంటే చేకూరే ప్రయోజనాలను వారికి వివరిస్తారు. ఇంత లబ్ధిని ఇంటికే పంపిస్తున్న జగన్‌ను మరోసారి గెలిపించుకుందామని వారితో చెప్పిస్తారు. అందుకే ఇలా లబ్ధి పొందిన వారంతా వైసీపీ తరఫున ప్రచారం చేయించాలని ఆ పార్టీ వ్యూహం. పార్టీ తరుఫన ప్రచారం చేసేందుకు లక్షల మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారని వైసీపీ చెబుతోంది. వారే ఇప్పుడు తమ పార్టీ విధానాలను వారికి జరిగిన లబ్ధిని వివరిస్తూ ఓట్లు అడబోతున్నారని ఇది దేశ రాజకీయ చరిత్రలోనే తొలిసారి అన్నట్టు వైసీపీ ప్రచారం చేసుకుంటోంది. ఇంటింటికీ వెళ్లిన వైసీపీ కార్యకర్తలు, సానుభూతిపరులు వైసీపీ మేనిఫెస్టో నవరత్నాలు ప్లస్‌పై చర్చిస్తారు. అదే టైంలో ప్రతిపక్షాలు ఇచ్చిన హామీలు అమలు సాధ్యం కావనే ప్రచారాన్ని చేయాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా 2014 చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోను, 2019లో జగన్ ఇచ్చిన మేనిఫెస్టోను కూడా పక్క పక్కనే పెట్టి తేడాను గుర్తించాలని చెప్పనున్నారు. ఇంత లబ్ధి చేసిన జగన్‌ను గెలిపించాలని వారికి రిక్వస్ట్ చేయనున్నారు.

ప్రజాప్రశ్న
హైదరాబాద్, ఆదివారం 5, మే 2024

# గడ్డం వంశీ కోసం మండుటెండను లెక్కచేయకుండా ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్





**మంథని ( ప్రశ్న న్యూస్)** పెద్దపల్లిపార్లమెంట్ నియోజకవర్గం మంథని మండలంలోని గుంజపడుగు బెస్తపల్లి సిరిపురం గ్రామాల ఉపాధి కూలీలను కలుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పేద ప్రజల బ్రతుకులు మారుతాయని ఈ ప్రభుత్వం పేద ప్రజలు ఆదుకునే ప్రభుత్వమని ఓటు వేస్తే ఉపాధి హామీ కూలి 400 రూపాయల చేస్తుందని . పేద ప్రజల బతుకులు మారుతాయని మండల పార్టీ అధ్యక్షులు ఆయిల్ ప్రసాద్ తెలియజేసినారు గడ్డం వంశీ చదువుకున్న యువకుడని పేద ప్రజలకు మేలు చేసే అవకాశం జరుగుతుందని వాళ్ల తాత చేసిన పనులు ఎలా ఉన్నాయో అలానే ఈయన కూడా పనిచేస్తాడని మీరు ఆదరించి ఈసారి గడ్డం వంశీకీ ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఉపాధి హామీ కూలీలకు వివరంగా తెలియపరిచినారు మే 13న జరిగే ఓటింగ్ లో కాంగ్రెస్ పార్టీ గడ్డం వంశీకి చేతి గుర్తుపైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కూలీలందరికీ మజ్జిగ పాకెట్లు పంచి హృదయపూర్వకంగా తెలియజేసినారు. ఓటు అనేది పేద ప్రజల విలువైన ఆయుధమని పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ కి ఓటు వేయాలని శ్రీధర్ బాబు సమక్షంలో వంశీ పని చేస్తారని ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ప్రసాదు, ధీమా వ్యక్తము చేసినారు గుంజపడుగు బెస్తపల్లి సిరిపురం ఉపాధి హామీ కూలీలతో పని చేస్తూ అయిలి ప్రసాద్ ప్రచారంలో పాల్గొన్నవారు ఊదరి శంకరి జిల్లా సెక్రెటరీ ఐలి శీను బీసీ సెల్ మండల అధ్యక్షుడు వర్కింగ్ ప్రెసిడెంట్ యూత్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాకేష్ గ్రామ అధ్యక్షులు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముత్తారం మండలం. ఓడేడు గ్రామంలో

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ కోసం

### పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మంథని ( ప్రశ్న న్యూస్)** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు రోజుకు 400 రూపాయలకు పెంపు ఉపాధి హామీ కూలీలకు, ప్రజలకు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు -ఎన్నికలు కోడ్ తరువాత 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందనీ అన్నారు సోనియా గాంధీ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 5 న్యాయ గ్యారంటీలను ప్రవేశపెట్టడం జరిగింది -కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పంటకు కనీస మద్దతు ధర,ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూపాయలు 400 పెంపు, ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా 1 లక్ష రూపాయలు, ఆరోగ్య బీమా 25 లక్షలు, యువతకు 30 లక్షల ఉద్యోగలు కలిపించడం జరుగుతుంది అని కాంగ్రెస్ నాయకులు అన్నారు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 5 న్యాయ గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని అన్నారు కార్యక్రమంలో.జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం. ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ. ముత్తారం మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్. ముత్తారం సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య. ముత్తారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు వాజిద్ పాషా. ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్. ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షులు. దాసరి చంద్రమౌళి. కాంగ్రెస్ సీనియర్ నాయకులు. తీగల సత్యనారాయణ రావు. కోటగిరి శ్రీనివాస్.. రత్న రవీందర్. నాగరాజు. దేవుని సది. ఎండి రజాక్. రత్న శంకర్. జిల్లెల్ల రాకేష్. కొలిపాక రవి. మంగలి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# వంశీ పేద ప్రజల కోసం కష్టపడే యువకుడని (కాకా) ఆశీర్వాదం ఆయనకు ఉందని మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమాదేవి



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపల్ పరిధిలోని 12.వ వార్డులో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు గారి ఆదేశానుసారం మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ సురేశ్ రెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందు పరచిన అంశాలను తెలియపరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంమరింత అభివృద్ధి పదములో ముందుకు నడుస్తుందని రాబోయే కాలంలో మీరే చూస్తారని మంథనిని అన్ని విధాలా అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ప్రజలకు తెలియజేసినారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి అంశాలపై ప్రజలకు వివరిస్తూ చేతి గుర్తుపై ఓటు వేసి గడ్డం వంశీని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు ఎండలో తిరుగుతూ ప్రజలకు తెలియజేసినారు ఈకార్యక్రమంలో రవితేజ గౌడ్ పలువురు కౌన్సిలర్లు మహిళ నాయకురాళ్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న మంథని మున్సిపల్ చైర్మన్ పెండు రమాదేవి



**మంథని ( ప్రశ్న న్యూస్)** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి అయినటువంటి గడ్డం వంశీకృష్ణ తరపున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.పలు వార్డులలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబుకి శాసనసభ ఎన్నికల్లో ఏ విధంగా అయితే ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కష్టపడి శ్రీధర్ బాబు గెలుపుకు కృషి చేశారో అదేవిధంగా ఎంపీ ఎన్నికల్లో సైతం పెద్దపెల్లి పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేసే విధంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ కౌన్సిలర్లు వీకే రవి కుర్ర లింగయ్య, వేముల లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవితేజ గౌడ్ అజీమ్ ఖాన్ పాపారావు, బండారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి గడ్డ బీఆర్ఎస్ పార్టీ అడ్డా.

**- చేవెళ్ల గడ్డపై మూడో సారి హ్యాట్రిక్ గా బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం.**

**- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ.**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీనే గెలిపిద్దామని మాదాపూర్ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి శనివారం ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భగా ఎంఎల్ఏ గాంధీ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం ధీమా వ్యక్తంచేశారు.కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, కాసాని ని అఖండ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇద్దాం అని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కి కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని, కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలకు వివరిస్తూ, మోసం చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయొద్దని, ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటూ, కాపాడుకుంటూ వచ్చిన పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ అని ఎమ్మెల్యే తెలియచేశారు.బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిత్యవసర సరుకులు, గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల బ్రతుకులపై గుది బండగా మారిందని,మత రాజకీయాలు చేసి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పా ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వార్డ్ మెంబర్లు, ఏరియా కమిటీ మెంబర్లు, బస్తి కమిటీ మెంబర్లు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# బిఆర్ఎస్ పార్టీ మెదక్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం..!!

**కిష్టాపూర్ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్..!!**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని కిష్టాపూర్ బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నాగుల గారి సుధాకర్ గౌడ్ భీమా వ్యక్తం చేశారు ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ 11 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో పీడీగా, జాయింట్ కలెక్టర్ గా, కలెక్టర్ గా వివిధ హెూదాలో పనిచేసిన ఘనత వెంకట్రాం రెడ్డికి దక్కిందన్నారు తన ప్రజాసేవకై కలెక్టర్ పదవికి రాజీనామా చేసి మెదక్ ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కుతుందని ఉద్దేశంతోనే తన కలెక్టర్ పదవికి రాజీనామా చేసి మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఆశీస్సులతో నన్ను మెదక్ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా నియమించినందుకు నా నమ్మకాన్ని మెదక్ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించుకుని పార్లమెంటులో గళం వినిపించి మెదక్ ఎన్నో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు తీసుకొస్తాడని కిష్టాపూర్ గ్రామ బిఆర్ఎస్ అభ్యర్థి నాగుల గారి సుధాకర్ గౌడ్ తెలిపారు మరి ఇవే కాకుండా, మెదక్ ప్రజల రుణం తీర్చుకోవాలనే ఉద్దేశంతోనే, తన ఉమ్మడి కుటుంబ ఆస్తి నుంచి 100 కోట్లతో వెంకట్రాంరెడ్డి ట్రస్టు ద్వారా సేవలందిమన్నారు, మరియు ఇవే కాకుండా పేద పిల్లలకు విద్య, ప్రభుత్వ ఉద్యోగాలు శిక్షణ యువతకు స్కిల్ డెవలప్మెంట్, మహిళ సాదరికత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తారని అందువలన ఇలాంటి నిజమైన ప్రజాసేవకుడిని పార్లమెంటుకు పంపి మెదక్ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకపోయే ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని కిష్టాపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నాగుల గారి సుధాకర్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు .

# గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజార్టీ గెలుపు కోసం ప్రచారం



**మంథని ( ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి లోకసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశిక్రిష్ణ, గడ్డం వెంకటస్వామి (కాకా) మనుమడు, చెన్నూర్ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి తనయుని గెలుపు కోసం విస్తృత ప్రచారంలో భాగంగా మంథని నియోజకవర్గంలోని గ్రామాలు అడవిసోమనపెల్లి నాగేపెల్లి బట్టువెల్లి ఖానాపూర్ స్వర్ణపెల్లి వివిధ గ్రామాలలోని ప్రజలకు అవగాహన కలిపిస్తూ 5 న్యాయాలు, 25 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ మ్యాన్ పేస్ట్ లోని పథకాలను వివరిస్తూ చేతి గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపియ్యాలని తెలుపడం జరిగినది.ఈ కార్యక్రమంలో సామాజిక రాజకీయ స్పృహ విశ్లేషకులు ఐ ఆర్ వి రాజు, దార మధు, మాల మహానాడు కమాన్ పూర్ మండలం అద్యక్షులు గోషిక లింగయ్య, కాంగ్రెస్ నాయకులు రమేశ్, రాజేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల మద్దతు ఎన్డీఏ కూటమికే

### ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గోవిందు వాసు మాదిగ ఎం ఎస్ పి సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జి కుక్కమళ్ళి రవి మాదిగ




**ఓజిలి (ప్రశ్న న్యూస్)** మంద కృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు ఎస్సీ వర్గీకరణ సాధనకై ఎన్డీఏ కూటమికి మద్దతు తెలుపుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గోవిందు వాసు మాదిగ మరియు ఎం ఎస్ పి సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జి కుక్కమళ్ళి రవి మాదిగ లు సూళ్లూరుపేట నియోజకవర్గ పరిధిలో 5 మండలాల ఎమ్మార్పీఎస్ ఇంచార్జి లను కలుపుకుని ఓజిలి మండలంలోని వజ్జవారిపాలెం అర్మేనిపాడు, గుర్రంకొండ చిలమానుచేను గ్రామాల్లో పర్యటిస్తూ ఈ 2024 సాధారణ ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ ని అదేవిదంగా తిరుపతి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి వెలగపల్లి వరప్రసాద్ లను అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలియజేసారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు కీలక దశలో వున్న ఈ సమయంలో మాదిగలు తెలివిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఓజిలి మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జి పండ్లూరు హేమంత్ మాదిగ నాయుడుపేట ఎమ్మార్పీఎస్ , ఇంచార్జి మాచవరం శ్రీనివాసులు మాదిగ ఉచ్చురు రవీంద్ర మాదిగ గోవిందు ఉదయ్ మాదిగ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓటు వేయండి

**- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**

**- శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంఛార్జి వి.జగదీశ్వర్ గౌడ్.**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** చేవెళ్ల ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డికి ఓటు వేసి గెలిపించి కాంగ్రెస్ పార్టీకి కానుకగా ఇవ్వాలని ఆ పార్టీ శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు.హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని మిత్ర హిల్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో అల్పాహారం కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, టూరిజాం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని,ప్రభుత్వం తరపున అన్ని విధాలా కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు,పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయని అన్నారు.కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద,మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్ గ్రామంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించిన

### జెండర్ స్పెషలిస్ట్ నాగమణి, రమేష్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో శనివారం నాడు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ వర్క్ ప్లేసులో 100 రోజుల హామీ పతకం మెదక్ మిషన్ శక్తి మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మెదక్ జిల్లావారి ఆధ్వర్యంలోమహిళా సాధికారీత కేంద్రం టీమ్ వారు జెండర్ స్పెషలిస్ట్ నాగమణి మరియు రమేష్ ఫైనాన్షియల్ లెటర్స్, మాట్లాడుతు మహిళలపై బాలికలపై జరిగే అత్యాచారాల గురించి హింసల గురించి. గృహహింస వరకట్న వేధింపులు అక్రమ రవాణా సెల్ఫ్ డిఫెన్స్ పైన, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలుమహిళలకు .వివరించడం జరిగింది. .చైల్డ్ మ్యారేజ్ గురించి ట్రాఫిక్ %డజూశీఎంశీ ఖష్% 2012. గురించి వివరించడం జరిగింది.బేటి బచావో బేటి పడావో ప్రోగ్రాం లో ఆడపిల్లలను చదివిద్దాం ఆడపిల్లలను రక్షిద్దాం బాలికలకు మహిళలకు అత్యవసర సమయంలో ఆల్ హెల్ప్ లైన్స్ 181, 1098, 100, ఈ టోల్ ఫ్రీ నెంబర్స్ ఉపయోగించుకోవాలని వారికి సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట బలరాముడు అందరివాడు బలరాం నాయక్



**వాజేడు (ప్రశ్న న్యూస్ )** భద్రాచలం యోజకవర్గంలోని వాజేడు మండలంలోని కొప్పుసూర్. మురుమూరు కాలనీ .గణపురం పంచాయతీలలో ప్రచారాన్ని నిర్వహించిన. వాజేడుమండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దంతులూరు విశ్వనాద్ ప్రసాద్ రాజు. ఆధ్వర్యంలో వాజేడు మండల కాంగ్రెస్ నాయకులు డోర్ టు డోర్ ప్రచారంలో భాగంగా వారు ప్రజలతో మమేకమై మాట్లాడుతూ కేంద్రంలోని ఫాసిస్ట్ బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని, బీజేపీ మరియు బి ఆర్ యస్ పార్టీలు ఒక్కటేనని, రెండు పార్టీలు కలసి దేశం మరియు రాష్ట్రంలో ప్రజలమధ్య ద్వేషాన్ని రగిలించి దేశాన్ని మతాల వారిగా , కులాల వారిగా, ప్రాంతాల వారిగా విభజించి పరిపాలన కొనసాగిస్తూ ప్రజల జీవితాలతో ఆడుకుంటూ పైశాచిక ఆనందాన్ని పొందుతన్నాయని తెలిపారు. కుటుంబ ,నియంతృత్వ పరిపాలన సాగించిన కెసిఆర్ ను 2023 అసెంబ్లీ ఎన్నికలలో ఇంటికి సాగనంపినట్లే, మతతత్వ బీజేపీ పార్టీని మే 13 న జరిగే లోకసభ ఎన్నికలలో ఓడించి ఇంటికి పంపి, కాంగ్రెస్ పార్టీని ఆదరించి లౌకిక, ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేలా ప్రజలు ఆలోచన చేయాలని వారికీ విజ్ఞప్తి చేసారు. అదేవిదంగా రాష్ట్రవిభజన చట్టంలోని హామీలు నెరవేరాలంటే తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన అవసరం ఉందని వారు తెలిపారు. అదేవిదంగా ఈ దేశ అభివృద్ధికోసం , సార్వభౌమత్వం కోసం తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలిన గాంధీ వారసుడు, దేశ వ్యాప్తంగా ప్రాణాలకు తెగించి పాదయాత్ర ద్వారా దేశ ప్రజల కష్టాలను తెలుసుకున్న , మరియు ఆ కష్టాలను తీర్చే ఆలోచన, ఔదార్యం వున్న రాహుల్ గాంధీ ని ప్రధానిగా చేయాలని , రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే తెలంగాణాలో ప్రతీ ఎంపీ సీట్ గెలవాలని, దానిలో భాగంగా మహబూబబాద్ పార్లమెంట్ అభ్యర్థి అందరివాడు, అందరికి ఎల్లవేళలా అందుబాటులో వుండే పోరిక బలరామ్ నాయక్ ని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో వాజేడు మండల కాంగ్రెస్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు. వాసుబాబు జగన్ బాబు. ములుగు జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు మల్లె దుర్గ ఎస్ కే ఖాజావలి తల్లడి ఆదినారాయణ ఎస్కే షబ్బీర్ భాష ఎస్టీ సెల్ అధ్యక్షులు అట్టం రామ్మూర్తి రాణి మేకల రాంబాబు చెన్నం రామ్మూర్తి నక్క ముత్యాలరావు. మాజీ సర్పంచ్ పూసం నాగేశ్వరరావు పొడెం రాజేష్ ఆకుల జ్యోతి కాట జయరాజు గారాపు వెంకటేశు సాధన పల్లి సుధీర్ మడకం సుభద్ర కుమ్మరి సర బాబు రోడ్ద నరసింహారావు జనగం సరబాబు దుబ్బాకుల చంటి గ్రామస్తులు మహిళలు యూతు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## వాల్మీకుల హక్కుల కోసం అండగా ఉంటాం..

**- వాల్మీకి రామాయణంలో శబరి పాత్ర గొప్పది...**
**- నంద్యాల టీడీపీ ఎం.పీ. అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి..**



**నంద్యాల** వాల్మీకుల హక్కుల కోసం టీడీపీ అండగా ఉంటుందని, వాల్మీకి రామాయణంలో శబరి పాత్ర చాలా గొప్పదని నంద్యాల టీడీపీ ఎం.పీ. అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి అన్నారు.శనివారం నంద్యాల జయంత్ వెజ్ వరల్డ్ ఫంక్షన్ హాల్ లో నంద్యాల నియోజకవర్గం వాల్మీకుల ఆత్మీయ సమావేశం గోవిందనాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా ఎం.పీ. అభ్యర్థి డాక్టర్ . బైరెడ్డి శబరి మాట్లాడుతూ వాల్మీకుల న్యాయమైన డిమాండ్ల సాధనకు తమ వంతు కృషి చేస్తామని, వాల్మీకి రచించిన రామాయణం ప్రపంచానికే ఆదర్శ నీయంగా ఉందని, వాల్మీకుల రిజర్వేషన్ కోసం తాను పనిచేసి ఆనాటి శబరి పాత్రలా తాను కూడా వాల్మీకులకు పనిచేస్తానని అన్నారు. నంద్యాల ఎం.పీ. తనను, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చి న్యాయం చేసేందుకు రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్ కు నివేదించారని, తాను ఎం.పీ . గా గెలినవెంటనే వాల్మీకుల రిజర్వేషన్ కోసం లోక్ సభలో గలమెత్తుతానన్నారు.నంద్యాల టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి ఎన్. ఎం.డి. ఫరూక్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏ వి. సుబ్బారెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకులు, సీనియర్ న్యాయవాదులు రామచంద్రారావు, తాతిరెడ్డి తులసి రెడ్డిలు మాట్లాడుతూ రాబోయేది రాష్ట్రంలో టీడీపీ ఉమ్మడి కూటమి ప్రభుత్వం అన్నారు. వైసీపీ జగన్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు అనేక బాధలు పడ్డారని, వారికీ రెండు వారాల్లో విముక్తి కలుగుతుందన్నారు. రాష్ట్రానికి జగన్ ఏమి ఉద్దరించారని మళ్ళీ ఓటు వేయాలని వారు ప్రశ్నించారు. వాల్మీకులకు టీడీపీ అండగా ఉంటుందని, వాల్మీకులు టీడీపీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు బోయ రామకృష్ణ, ప్రముఖ కాంట్రాక్టర్ మహేష్ నాయుడు, పి వి రమణ, కాశన్న, ధనుంజయుడు, చందు తదితరులు పాల్గొని నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ . బైరెడ్డి శబరి, నంద్యాల టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి ఎన్. ఎం.డి. ఫరూక్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## మే 21 నుండి 29వ తేదీ వరకు న్యూఢిల్లీ శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



**తిరుపతి :** న్యూఢిల్లీలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో మే 21 నుంచి 29వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి. మే 20న సాయంత్రం అంకురార్పణం జరుగనుంది.బ్రహ్మోత్సవాల ముందు మే 14వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం (ఆలయ శుద్ధి) నిర్వహిస్తారు. మే 21వ తేదీ ఉదయం 10.45 నుండి 11.30 గంటల మధ్య కర్కాటక లగ్నంలో ధ్వజారోహణం నిర్వహించనున్నారు.

బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8 నుండి 9 గంటల వరకు, రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు వాహన సేవలు జరుగనున్నాయి. మే 30వ తేదీన సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు పుష్పయాగం నిర్వహిస్తారు.

**బ్రహ్మోత్సవాల్లో**

**వాహనసేవల వివరాలు :**

21-05-2024 ఉదయం - ధ్వజారోహణం, రాత్రి - పెద్దశేష వాహనం.
22-05-2024 ఉదయం - చిన్నశేష వాహనం, రాత్రి - హంస వాహనం.
23-05-2024 ఉదయం - సింహ వాహనం, రాత్రి - ముత్యపుపందిరి వాహనం.
24-05-2024 ఉదయం - కల్పవృక్ష వాహనం, రాత్రి - సర్వభూపాల వాహనం.
25-05-2024 ఉదయం - మోహినీ అవతారం, సాయంత్రం - కల్యాణోత్సవం, రాత్రి - గరుడ వాహనం.
26-05-2024 ఉదయం - హనుమంత వాహనం, రాత్రి - గజవాహనం.
27-05-2024 ఉదయం - సూర్యప్రభ వాహనం, రాత్రి - చంద్రప్రభ వాహనం.
28-05-2024 ఉదయం - రథోత్సవం, రాత్రి - అశ్వ వాహనం.
29-05-2024 ఉదయం - చక్రస్నానం, రాత్రి - ధ్వజావరోహణం.

## లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ పరిశీలనకు 23 దేశాల ఎన్నికల నిర్వహణ సంస్థల బృందం

**న్యూఢిల్లీ :** దేశంలో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల ప్రక్రియను పరిశీలించేందుకు 23 దేశాల ఎన్నికల నిర్వహణ సంస్థల (ఈఎంబీలు) నుంచి 75 మంది అధికారుల బృందం భారత్‌ను సందర్శించనున్నట్లు భారత ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు.భారత్ సందర్శించే ప్రతినిధులు భూటాన్, మంగోలియా, ఆస్ట్రేలియా, మడగాస్కర్, ఫిజీ, కిర్గిజ్ రిపబ్లిక్, రష్యా, మోల్డోవా, ట్యునీషియా, సీషెల్స్, కంబోడియా, నేపాల్, ఫిలిప్పీన్స్, శ్రీలంక, జింబాబ్వే, బంగ్లాదేశ్, కజకిస్తాన్, జార్జియా, చిలీ, ఉజ్బెకిస్తాన్, మాల్దీవులు, పాపువా న్యూ గినియా , నమీబియా వంటి దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎలక్టోరల్ సిస్టమ్స్ (ఐఈఎఫ్ఎస్) సభ్యులు, భూటాన్, ఇజ్రాయెల్ నుండి మీడియా బృందాలు కూడా పాల్గొంటాయి.మహారాష్ట్ర, గోవా, గుజరాత్, కర్నాటక, మధ్యప్రదేశ్ , ఉత్తరప్రదేశ్ వంటి ఆరు రాష్ట్రాలను ఈ విదేశీ ప్రతినిధులు చిన్న సమూహాలుగా ఏర్పడి సందర్శిస్తారు, వివిధ నియోజకవర్గాల్లో ఎన్నికలు , సంబంధిత సంసిద్ధతను పరిశీలిస్తారు.

## ముంబాయి ఛత్రపతి శివాజీ విమానాశ్రయంలో 12.74 కిలోల బంగారం పట్టివేత

**ముంబై :** : దేశ ఆర్థిక రాజధాని ముంబయి ఛత్రపతి శివాజీ విమానాశ్రయంలో శనివారం బంగారం పట్టుబడింది. అధికారులు నిర్వహించిన తనిఖీల్లో రూ. 8.37 కోట్ల విలువైన 12.74 కిలోల బంగారం గుర్తించారు. బంగారం తరలిస్తున్న ఐదుగురి నిందితులను కస్టమ్స్ అధికారులు అరెస్టు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న కస్టమ్స్ అధికారులు బంగారాన్ని వివిధ రూపాల్లోకి మార్చి తరలిస్తున్నారు.

## హనుమకొండలో దారుణం.. ఆడ శిశువును పూడ్చిపెట్టారు

**హనుమకొండ :** హనుమకొండ జిల్లా దామెర మండలం ఉరుగొండ వద్ద దారుణం చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తులు ఆడ శిశువును పూడ్చిపెట్టారు. శిశువుని చూసిన స్థానికులు మట్టిని తొలగించి బయటకు తీశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని శిశువును ఆస్పత్రికి తరలించారు. శిశువు ఎవరు.. ఎందుకు పూడ్చిపెట్టారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం గతంతో పోలిస్తే తక్కువగా నమోదు

**- ఏవరికి లాభం .. రాజకీయవర్గాల్లో చర్చ**

**న్యూ డిల్లీ :** దేశంలో ఇప్పటిదాకా రెండు దఫాలుగా జరిగిన సార్వత్రిక లోక్‌సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం గతంతో పోలిస్తే తక్కువగా నమోదు కావడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. 2019 ఎన్నికలతో పోలిస్తే ముగిసిన 189 లోక్‌సభ నియోజకవర్గాల్లో పోలైన ఓట్ల శాతం 3 నుంచి 4 శాతం దాకా తగ్గింది. తొలి విడతలో 101 నియోజకవర్గాలకు పోలింగ్ జరిగితే ప్రస్తుత ఎన్నికల్లో 66.14 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. 2019లో ఇవే నియోజకవర్గాల్లో జరిగిన ఎన్నికల్లో 70 శాతం దాకా ఓటర్లు ఓట్లు వేశారు. రెండో దశలో కూడా ఇదే ఓటింగ్ తీరు కనిపించింది. ఇటీవల ముగిసిన రెండో దశలో 88 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే ప్రస్తుతం 66.71 శాతం ఓటర్లు ఓట్లు వేస్తే గడిచిన ఎన్నికల్లో ఓటర్లు ఇక్కడ 70 శాతం దాకా ఓట్లు వేశారు.మొత్తం 2019తో ప్రస్తుత పోలింగ్ శాతాన్ని పోలిస్తే 3.5 నుంచి 4 దాకా పోలింగ్ శాతం పడిపోయింది. దీనితో దేశవ్యాప్తంగా తగ్గిన ఓటింగ్ శాతం ఎవరికి మోదం, ఎవరికి ఖేదం అనే విషయమై పార్టీల్లో, పరిశీలకుల్లో భిన్న రీతుల్లో చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి రెండు దశల ఎన్నికలే ముగిశాయి. ఇంకా ఐదు దశల్లో ఎన్నికలు జరగాలి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 70 శాతం పైగా ఓట్లు పడినప్పుడు బిజెపి 302 లోక్‌సభ సీట్లతో ఘన విజయం సాధించింది. ఈ దఫా ఓటింగ్ శాతం తగ్గడంతో ఓటర్ల నిరాసక్తత నెగటివ్ ఓటును సూచిస్తుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతుండగా, ఓటింగ్ తగ్గినా , పెరిగినా తమదే మూడోసారి విజయమని బిజెపి వర్గాలు చెబుతున్నాయి.ఓటింగ్ శాతం తగ్గడానికి మండే ఎండలే కారణమని ఎన్నికల సంఘం వర్గాలు చెబుతున్నాయి. మొదటి రెండు దశల ఎన్నికల్లో ఎండలు 44 డిగ్రీల ఫారెన్ హీట్‌కు పరిమితమైతే మే నెలలో ఇంకా ఎండలు విజృంభించే అవకాశముంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఎండలు మే నెలలో 50 డిగ్రీలకు చేరినా ఆశ్చర్యం లేదని చెబుతున్నది. మండే ఎండలు, వీచే వడగాడ్పులు ప్రజలను ఇంటికే నిర్బంధం చేస్తున్నాయి. అలాంటి పరిస్థితిలో మునుముందు జరుగబోయే ఎన్నికల్లో ఓటింగ్ శాతం ఇంకా పడిపోయే అవకాశాలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో తగ్గిన ఓటింగ్ శాతం ఎవరికి లాభిస్తుందనేది తీవ్ర చర్చనీయాంశమైంది. దీనిపై గతంలో ఎన్నికల ఫలితాలు, సెఫాలజిస్టుల అంచనాలపై చర్చలు సాగుతున్నాయి. అయితే ఖచ్చితంగా ఓటింగ్ తక్కువైతే, ఎక్కువైతే అధికార పక్షానికి, విపక్షానికి లాభం జరుగుతుందనే శాస్త్రీయ అంచనాలు అయితే లేవు. ఎవరికి అనుకూలంగా వారు ఓటర్ టర్నవుట్‌ను మలుచుకుని జోస్యాలు చెబుతున్నారు.

దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరగబోయే ఈ ఎన్నికల్లో అధికార ఎన్‌డిఎ, కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండియా' కూటమి హోరాహోరీగా పోరాడుతున్నాయి. తగ్గిన ఓటింగ్ అంటే ఓటర్లలో ఉదాసీనత కనిపిస్తున్నదని, ఇది ప్రభుత్వ వ్యతిరేక ఓటు అని కాంగ్రెస్ చెబుతుండగా ఎండల కారణంగానే ఓటింగ్ శాతం తగ్గింది తప్ప మరొక కారణం కాదని ఎన్‌డిఎ వర్గాలు చెబుతున్నాయి. ఓటింగ్‌లో ఎందరు పాల్గొన్నా అదంతా తమకు అనుకూల ఓటని ఎన్‌డిఎ వర్గాలు చెబుతున్నాయి. 1952 నుంచి ఎన్నికల ఓట్ల శాతం, వివిధ పార్టీల గెలుపోటములను విశ్లేషిస్తే తక్కువ లేదా ఎక్కువ ఓట్లు పడితే అధికార లేదా విపక్షానికి విజయం తథ్యమనే విధంగా ఫలితాలు కనిపించడం లేదు. ఎన్నికల సెఫాలజిస్టులు మాత్రం తగ్గిన ఓటింగ్ శాతం అధికార పార్టీలకు వ్యతిరేకంగా మారే అవకాశాలే ఎక్కువని చెబుతున్నారు. దీనితో ప్రధానంగా పోటీ పడే రెండు ప్రధాన కూటముల్లో తక్కువ ఓటింగ్ భయాందోళనలు నెలకొన్నాయి.

అయినా రెండు కూటములు తమదే విజయమంటూ మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించడం విశేషంగా చెప్పవచ్చు. దీనిపై వాదోపవాదాలు ఎలా వున్నా 50 డిగ్రీలకు పైగా వాతావరణం పెరిగితే ప్రజలు బయటికి వచ్చి క్యూలో నిలబడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ప్రస్తుతం ఓటింగ్ సమయం ఉదయం 7 గం. నుంచి సాయంత్రం 5 గం. దాకా ఉంది. ఉదయం 8 దాటితే ఎండలు ప్రజలను వణికిస్తున్నాయి. దీనికి తోడు వడగాడ్పులు అనేక మంది ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. మరోవైపు కరంటు కోతలు ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కల్పించే అవకాశాలున్నాయి. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో ఎన్నికలు జరిపి ఇప్పుడు ఓటింగ్ శాతం తగ్గిందనో, పెరిగిందనో చర్చించడం సరైనది కాదని రాజకీయ పండితులు అంటున్నారు. తెలంగాణలో ఎన్నికల సంఘం కాస్త జాగ్రత్త పడి పోలింగ్ సమయాన్ని 6 గం. దాకా పొడిగించమని అడగడం, కేంద్ర ఎన్నికల సంఘం అంగీకరించడం సరైన నిర్ణయమనే చెప్పక తప్పదు.

## నగరంలోని పలుచోట్ల ఎస్ వోటీ పోలీసులు తనిఖీలు

**- రూ. 23 కోట్ల విలువైన బంగారం, వెండి వస్తువులు స్వాదీనం**



**హైదరాబాద్ :** నగరంలోని పలుచోట్ల ఎస్ వోటీ పోలీసులు శనివారం తనిఖీలు చేస్తున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా రూ. 23 కోట్ల విలువైన బంగారం, వెండి వస్తువులను పట్టుకున్నారు. రెండు వాహనాల నుంచి 34.74 కిలోల బంగారం, 43.6 కిలోల వెండి స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ పోలీసులు బంగారం, వెండిని ఆర్ జీఐ పిఎస్ కు తరలించారు. పట్టుబడిన ఆభరణాలపై ఆదాయపన్ను శాఖ అధికారులు విచారణ చేస్తున్నారు.

## ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి వైకాపా ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థిలను గెలిపించండి

**- పరవాడ ఎన్నికల ప్రచారంలో కోరిన ఎంపీపీ పైల,మాజీ సర్పంచ్ చుక్కా**

**పరవాడ** మండల కేంద్రమైన మేజర్ పంచాయతీ పరవాడ గ్రామంలో సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ చుక్క రాము నాయుడు, శుక్రవారం ఇంటింటి ప్రచారం లో పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడప వద్దకు వెళ్లగా తమకు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో మేలు జరిగిందని చెప్పుకొచ్చారు. పెందుర్తి వై.ఎస్.ఆర్.సి.పి అసెంబ్లీ అభ్యర్థి గా అన్నంరెడ్డి అదీప్ రాజ్ ను, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న బూడి ముత్యాల నాయుడు గారిని మే 13 న జరగబోయే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. పేద ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం వైయస్సార్ పార్టీ అని, ప్రతి పేదవాడికి అనునిత్యం పథకాలు అందించి ఆదుకుంటున్న ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం. మీ కుటుంబంలో మేలు జరిగితేనే నాకు ఓటు వేయండి అని అభ్యర్థించిన ఏకైక నాయకుడు మన జగనన్న అని ఈసారి కూడా మన ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్ రాజ్ గారిని గెలిపించి జగనన్నకు గిఫ్ట్ గా ఇవ్వాలని కోరారు. సమస్యలు ఉంటే అదీప్ రాజ్ ది దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల వద్దకు వెళుతుంటే జగన్మోహన్ రెడ్డి దయవల్ల మాకు చాలా పథకాలు వచ్చాయంటూ లబ్ధి దారులు ఎదురు వచ్చి చెప్పడం ఎంతో ఆనందం ఇస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు గారు , మాజీ సర్పంచ్, వార్డు మెంబెర్ పోతల అప్పలనాయుడు,పరవాడ వార్డు మెంబెర్ లు వద్రీ పైడం నాయుడు, పైల సత్యవేని అప్పలనాయుడు, పైల హరీష్, వద్రీ లక్ష్మి, పైల వెంకటరావు, వైస్సార్టుక్ జనరల్ సెక్రెటరీ పైల పైడం నాయుడు, వద్రీ భాస్కరరావు, రొంగలి అప్పల నాయుడు , చుక్క అప్పల నాయుడు , రెడ్డి రామారావు, పోతాల వెంకట్రావు, డెక్క చెల్లారావు, పైల సతీష్, పైల అప్పలనాయుడు ,పైల బంగారమ్మ, గండి వాసు, పైల ప్రసాద్, బొంకులదిబ్బ యూత్ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మహా కూటమి ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులకి మద్దతుగా కూటమి నాయుకులు ప్రచారం



**పరవాడ** మండల కేంద్రం అయ్యిన పరవాడలో ఊర చెరువులో పనికి ఆహార పథకం కింద పనులు చేస్తున్న ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి ఉమ్మడి అభ్యర్థులకు మద్దతుగా జనసేన పరవాడ మండల ఇంచార్జి పంచకర్ల ప్రసాద్, టీడీపీ సీనియర్ నాయకులు పైల జగన్నాథరావు, పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 13న జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ గా కమలం గుర్తుకి, ఎంఎల్ఏ గా గాజు గ్లాస్ గుర్తుపై ఓట్లు వేసి కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వియ్యపు చిన్నా, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, జనసేన మండల అధ్యక్షులు బొద్దపు శ్రీనివాస్ కాసుల, నాయుడుపాలెం మాజీ ఎంపీటీసీ కూండ్రపు శ్రీరామమూర్తి, టీడీపీ నాయకులు పైల రామచంద్రరావు, వార్డు సభ్యులు గండి ఈశ్వరరావు, సిరిపురపు రాజేష్, కూటమి నాయకులు రెడ్డి శ్రీను,పైలా బుజ్జి, కూండ్రపు సోమునాయుడు, పైల కృష్ణ, చుక్క నాగు, బొద్దపు అయ్యబాబు, వేచలపు సత్యం, గణపర్తి ఈశ్వరరావు, లాలం సన్యాసిరావు, బండారు రాజు, రెడ్డి నాయుడు (మెకానిక్), చుక్క గోపి, రెడ్డి చిన్నా, రెడ్డి ఏర్నాయుడు, కూండ్రపు నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోశయ్య దూకుడు

- **ప్రచారంలో మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు**
- **కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్ర అభివృద్ధి**
- **అసెంబ్లీ స్థానాలు 162 పార్లమెంటు స్థానాలు 24 స్థానాలు సాధిస్తాం**
- **జూన్ 9వ తేదీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు**
- **అభ్యర్థి బొజ్జ రోశయ్య**

**బద్వేలు** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాబోతుంది ఈ విషయంలో ఎలాంటి అనుమానం లేదు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు జూన్ 9వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు అని బద్వేలు బిజెపి అభ్యర్థి బొజ్జో రోశయ్య తెలిపారు బద్వేల్ మండలం బయనపల్లి గ్రామపంచాయతీలో మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేశారు ప్రతి ఇంటికి వెళ్లి కూటమి పార్టీలు అమలు చేస్తున్న మేనిఫెస్టో కరపత్రాలు ఇచ్చి ఈనెల 13 తేది జరిగే ఎన్నికల్లో బద్వేలు అసెంబ్లీకి కమలం గుర్తుపై కడప పార్లమెంటుకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు జరగబోయే ఎన్నికల్లో కూటమి పార్టీలకు సంబంధించి 162 అసెంబ్లీ పార్లమెంటు సంబంధించి 24 సీట్లు వస్తాయని రోశయ్య ధీమా వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రజలు ప్రస్తుత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనపై విసుగు చెంది ఉన్నారని అని అన్నారు

జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో ఇసుక మట్టి గ్రావెల్ మద్యం మాఫియాలు పెరిగిపోయాయి అని ఆరోపించారు ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు దోచుకు తింటున్నారని ఆరోపించారు బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా భారీ స్థాయిలో అవినీతి జరిగినట్లు ఆయన ఆరోపించారు దాదాపు 2000 కోట్ల రూపాయలు పైగా అవినీతి జరిగినట్లు తెలిపారు ప్రభుత్వ భూముల కబ్జా ద్వారానే దాదాపు 500 కోట్ల రూపాయల పైగానే అవినీతి జరిగినట్లు ప్రజలే బహిరంగంగా అంటున్నారని ఆయన ఆరోపించారు జరిగే ఎన్నికల్లో బద్వేల్లో బిజెపి గెలవడం ఖాయమని రోశయ్య అన్నారు ఎవరెన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ఉపయోగం లేదన్నారు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో కూటమి పార్టీలు బలంగా ఉన్నట్లు తెలిపారు చేతికి ఓటు వస్తే సైకిల్ కమలం గుర్తుపై ఓటు వేసేందుకు ఓటర్లంతా సిద్ధంగా ఉన్నట్లు రోశయ్య తెలిపారు కూటమి పార్టీలు అమలు చేయబోతున్న సంక్షేమ పథకాలు పార్టీకి శ్రీరామరక్ష అని రోశయ్య అన్నారు

ఎన్నికల ప్రచారానికి వచ్చిన అభ్యర్థి రోశయ్యకు గ్రామస్తులు మంగళహారతులు బట్టి జేజేలు పలికారు ప్రతి ఇంటి వద్ద ఆయనకు ప్రజలు స్వాగతం పలికారు భారీ ఎత్తున జరిగిన ఈ ప్రచారంలో బద్వేలు మండల గ్రామీణ తెలుగుదేశం అధ్యక్షుడు రవి కుమార్ రెడ్డి పంచాయతీ మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సుబ్బారెడ్డి నాయకులు పిల్లి భాస్కర్ బాబు నాగేంద్ర నాగ సుబ్బారెడ్డి బిజీవేముల వెంకటసుబ్బారెడ్డి గాజుల పల్లె శంకర్ రెడ్డి నాగిరెడ్డి భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచ్ మస్తానయ్య మాజీ ఎంపిటిసి సుబ్బారాయుడు రమణారెడ్డి శివయ్య రవి సుధాకర్ సత్యనారాయణ రెడ్డి బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు

## సీతారాంపురంలో యార్లగడ్డ ప్రచారం

**గన్నవరం** బాపులపాడు మండలం కె సీతారాంపురం లో యార్లగడ్డ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భారీ బైక్ ర్యాలీతో టపాసులు పేల్చుతూ స్వాగతం పలుకుతూ యువత సందడి చేసింది. గ్రామ యువ నాయకులు( ఔఖీఎ )చెనుబోయిన సాంబశివరావు పిలుపు మేరకు యార్లగడ్డ సమక్షంలో టిడిపి జనసేన కే సీతారాంపురం యువత కండువాలు కప్పుకుంది. గ్రామంలో నెలకొన్న డ్రైనేజీ మంచినీటి సమస్యల గురించి యార్లగడ్డకు సీతారాంపురం గ్రామస్తులు వివరించారు. లుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎట్టి పరిస్థితుల్లో మీ గ్రామంలో ఉన్న సమస్యలుకు పరిష్కారం చేస్తా అని కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు.

ప్రజాప్రశ్న



## ఎన్నికల ఎజెండాగా రిజర్వేషన్ల రద్దు అంశం

చెబుతున్నారు. పార్టీని, క్యాడర్‌ను కాపాడుకోవాలంటే
పార్లమెంటు ఎన్నికల్లో కనీసం ఐదారు స్థానాలైనా గెలవాల్సిన అనివార్య పరిస్థితి పార్టీ నాయకత్వానికి విషమ పరీక్ష పెడుతోంది.

### బీఆర్ఎస్ తెలంగాణ గొంతుకగా ప్రచారం

హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతం చేయాలని బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ఇప్పటికే ఒప్పందం కుదిరిందని బీఆర్ఎస్ అంటోంది. హైదరాబాద్ కేంద్ర పాలిత ప్రాంతం కాకుండా అడ్డుకునేది బీఆరెస్ పార్టీ మాత్రమేనని కేటీఆర్ పేర్కొన్నారు. అలా జరుగకూడదంటే పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ఇంటిపార్టీ బీఆరెస్‌ను గెలిపించాలని కోరుతున్నారు. మరో అడుగు ముందుకేసి 2026 నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ (డీలిమిటేషన్)లో తెలంగాణకు అన్యాయం జరగకుండా అడ్డుకునే శక్తి, బీజేపీ రాజ్యాంగం మార్చకుండా ఆపే పవర్ కూడా బీఆరెస్‌కే ఉందని, అందుకు లోక్‌సభ ఎన్నికల్లో బీఆరెస్‌ను 12 ఎంపీ సీట్లలో గెలిపించాలని కోరుతున్నారు. దక్షిణ భారత దేశంలో కీలక నగరంగా ఉన్న హైదరాబాద్‌ను యూటీగా చేసే అంశం తరచూ తెరపైకి వస్తూనే ఉంది. అయితే అలాంటి ఆలోచన ఏదీ బీజేపీ తన ఎన్నికల ప్రణాళికలో ప్రస్తావించలేదు. అసల అలాంటి ఆలోచనే లేదని రెండు పార్టీలు చెబుతున్నాయి.

### రిజర్వేషన్ల రద్దు అంశం చుట్టూ ఎన్నికలు

తెలంగాణ సెంటిమెంట్ ను పెంచేందుకు బీఆర్ఎస్ చేసిన ప్రయత్నాలు విఫలమైతే రిజర్వేషన్ల రద్దు చుట్టూ బీజేపీ, కాంగ్రెస్ రాజకీయాలు చేసుకుంటున్నాయి. రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలు అమిత్ షా ఫేక్ వీడియో తర్వాత అదే హాటా టాపిక్ అయింది. కేసులు నమోదు కావడంతో అదే అంశం ఎన్నికల వరకూ సాగేలా ఉంది. ఈ అంశంపై స్పందించడానికి బీఆర్ఎస్ పెద్దగా ఆసక్తి చూపించడం లేదు ఆ రెండు పార్టీల ట్రాప్ లో పడటం కన్నా సైలెంట్ గా ఉండటం మంచిదని అనుకుంటున్నారు. ఫలితంగా బీఆర్ఎస్ కరెంట్ టాపిక్ లో పెద్దగా వినిపించడం లేదు.

## జమ్మూలో భారీ ఉగ్రదాడి

ఈ ఏడాది కూడా సైన్యంపై కొన్ని దాడులు జరగ్గా తాజాగా జరిగిన దాడే అతిపెద్దది అని భద్రతా బలగాలు వెల్లడించాయి. ఈ దాడిలో ఇప్పటివరకు ఎవరూ ప్రాణాలు కోల్పోలేదని తెలుస్తోంది. ఇక ఎయిర్‌ఫోర్స్ కాన్వాయ్‌పై దాడి జరిగిన ప్రాంతంలో భారీగా భద్రతా బలగాలను మోహరించి బందోబస్తు ఏర్పాటు చేశారు. గాయపడిన ఎయిర్‌ఫోర్స్ సిబ్బందిని వెంటనే చికిత్స కోసం దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి తరలించారు.జమ్మూ కాశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సిబ్బంది వెళ్తున్న వాహనాల కాన్వాయ్‌పై ఉగ్ర దాడి జరిగినట్లు భద్రతా దళాలకు చెందిన ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. ఈ ఘటనపై అలర్ట్ అయిన స్థానిక రాష్ట్రీయ రైఫిల్స్ యూనిట్ ఆ ప్రాంతంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించినట్లు తెలిపారు. షాసితార్ సమీపంలోని ఎయిర్ బేస్ లోపల ఎయిర్‌ఫోర్స్ వాహనాలను ఉంచినట్లు చెప్పారు. కొందరు సైనిక సిబ్బందికి గాయాలు అయ్యాయని వారికి చికిత్స అందుతోందని వెల్లడించారు.

## మీ బిడ్డ భూములిస్తాడు కానీ లాక్కోడు

చేస్తున్న చంద్రబాబు అసలు నువ్వు మనిషివేనా అని మండిపడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనేది రాబోయే రోజుల్లో గొప్ప సంస్కరణ అవుతుందని భూ వివాదాల వల్ల రైతులు, ప్రజలందరూ కూడా అధికారులు, కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉందన్నారు. కానీ, అలా ఎవరూ కూడా ఎవరి చుట్టూ తిరిగాల్సిన పరిస్థితి రాకూడదని ఇప్పుడు చేస్తున్న సర్వే పూర్తైన తర్వాత ?ఈ భూములపై ఎలాంటి వివాదం లేదని ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందన్నారు. ఇలా ఇచ్చే ల్యాండ్ టైటిల్స్ కు ఇన్సూరెన్స్ కూడా ప్రభుత్వం చేస్తుందన్నారు. రైతులు తరపున, భూ యజమానుల తరపున ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుంది, వారి పక్షాన నిలబడుతుందని హామీ ఇచ్చారరు. ?ఇది చేయాలంటే ?మొదటగా రాష్ట్రవ్యాప్తంగా సర్వే పూర్తి కావాల్సి ఉందన్నారు. బ్రిటీష్ కాలం తర్వాత ఇప్పుడు వందేళ్ల తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఎకరాను సర్వే చేయిస్తున్నామని. సరిహద్దు రాళ్లు పెడుతున్నాం, రికార్డులన్నీ అప్డేట్ చేస్తున్నామన్నారు. రైతన్నలకే పదిలంగా హక్కు పత్రాలు పంపిణీచేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పూర్తిగా 17 వేల రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి చేస్తాం. అప్పుడు ప్రతి రైతన్న దగ్గర, ప్రతి ఒక్కరి దగ్గర వాళ్ల భూములకు సంబంధించిన పక్కా రికార్డులు ఉంటాయి. ?పూర్తి హక్కులతో రికార్డ్స్ అప్డేట్ అవుతాయి, సబ్ డివిజన్లు కూడా అవుతాయి. ఆ తర్వాత రైతులకు ఇచ్చే సంపూర్ణ హక్కులకు ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందన్నారు.ఈ మొత్త అంశంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని జగన్ మండపడ్డారు. ఫిజికల్ డాక్యుమెంట్లు ఇవ్వడం లేదంటూ మరో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇప్పటివరకు కార్డ్-2 సాఫ్ట్ వేర్ తో 9 లక్షల రిజిస్ట్రేషన్లు జరిగాయి. రిజిస్ట్రేషన్లు చేసిన తర్వాత భూయజమానులకు డాక్యుమెంట్లు ఇవ్వడం జరిగింది. దేశవ్యాప్తంగా కార్డ్-2 సాఫ్ట్ వేర్ అమలు జరుగుతోంది. పత్రాలల్లో తప్పులు ఉండకూడదని ఆన్‌లైన్‌లో అందుబాటులోకి ఫార్మాట్ తీసుకొచ్చాం. సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసుల్లో రిజిస్ట్రేషన్ కంప్లీట్ చేసి ఫిజికల్ డాక్యుమెంట్స్ ఇవ్వడం జరుగుతోందన్నారు. చంద్రబాబు చేసే ఇలాంటి తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. మేనిఫెస్టోలో ఎప్పుడూ లేనివిధంగా రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా 99 శాతం హామీలు అమలు అయ్యాయన్నారు. మొట్టమొదటిసారిగా ప్రభుత్వ బడుల పిల్లల చేతుల్లో ట్యాబ్‌లు కనిపిస్తున్నాయి. గోరుముద్ద, అమ్మ ఒడి, పూర్తి ఫీజులతో ఇబ్బంది పడకూడదని జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన అక్కాచెల్లెమ్మలు తమ సొంత కాళ్ల మీద నిలబడేందుకు ఆసరా, వైఎస్సార్ చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, ఇళ్ల పట్టాలు అవ్వాతాతలకు ఇంటికే పెన్షన్ కానుక. ఇవేవైనా గతంలో జరిగాయా?. రైతన్నలకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా, ఉచిత బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, పగటి పూట 9గం. ఉచిత కరెంట్ ఇవన్నీ గతంలో ఎప్పుడైనా జరిగాయా? అని ప్రశ్నించారు. మన బతుకులు బాగుపడాలన్నా. పేదల భవిష్యత్తు మారాలన్నా. లంచాలు లేని అవినీతి రహిత పాలన కొనసాగాలన్నా రెండు బటన్‌లు నొక్కాలని జగన్ పిలుపునిచ్చారు. ఫ్యాన్ గుర్తుకే ఓటేయాలని కోరారు.

## వెలుగులోకి మరో భారీ కుంభకోణం

తేల్చారు. నకిలీ పత్రాలు సృష్టించి ఈ బైక్ కంపెనీలు ప్రభుత్వం నుంచి అక్రమంగా దాదాపు 100 కోట్ల రూపాయల జీఎస్టీ రీఫండ్‌కు పాల్పడినట్టు తేలింది. అయితే ఈ జీఎస్టీ రీఫండ్ ముఠాకు కమర్షియల్ టాక్స్ అధికారులు సహకరించినట్టు తేలటంతో ఏడుగురు అధికారులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఢిల్లీకి చెందిన చిరాగ్ శర్మ, కడపకు చెందిన వామిరెడ్డి రాజా, ముమ్మగారి గిరిధర్ రెడ్డి, కొండ్రగుంట వినీల్ చౌదరి, నల్గొండ కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ పీటల స్వర్ణ కుమార్, అబిడ్స్ కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ వేణు గోపాల్, మాదాపూర్ కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ విశ్వ కిరణ్, మాదాపూర్ కమర్షియల్ స్టేట్ టాక్స్ ఆఫీసర్ వెంకట రమణ, మాదాపూర్ సర్కిల్ సీనియర్ టాక్స్ అధికారి మ్రి మహితతో కలిపి మొత్తం ఐదుగురిని అరెస్ట్ చేసిన సీసీఎస్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు.అయితే బీఆర్ఎస్ సర్కార్ హయాంలో 2022 జూలై నుంచి 2023 నవంబర్ సమయంలో ఈ-బైక్‌ల తయారీ, టాల్కమ్ పౌడర్ ఉత్పత్తి సంస్థల పేరుతో డీలర్ల అవతారమెత్తిన కొందరు అక్రమార్కులు ప్రభుత్వ సొమ్మును దోచేశారు. వాణిజ్య పన్నుల శాఖలోని కొందరు అధికారులు కూడా ఇందులో కుమ్మక్కై ఇష్టానుసారంగా రీఫండ్‌లు ఇచ్చేశారు. హైదరాబాద్ రూరల్ డివిజన్, ప్రస్తుత మాదాపూర్ డివిజన్ పరిధిలో ఈ బాగోతం నడిచినట్టు తేలింది. ఈ-బైక్‌ల అమ్మకాలను ప్రోత్సహించేందుకు కేంద్రం 5 శాతం జీఎస్టీ మాత్రమే విధిస్తోంది. దీన్ని ఆసరాగా చేసుకున్న అక్రమార్కులు మాదాపూర్ కేంద్రంగా బోగస్ సంస్థలకు తెరలేపారు. ఈ-బైక్‌ల తయారీ నిమిత్తం జీఎస్టీ లైసెన్స్‌లు కూడా తీసుకున్నారు. వీటికి లైసెన్స్‌లు ఇచ్చే ముందు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులకు మాత్రమే ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లకుండానే లైసెన్స్‌లు ఇచ్చేశారు. ఆ సంస్థ వ్యాపార కార్యకలాపాలు చేస్తుందో లేదో తెలుసుకునే ప్రయత్నం కూడా చేయలేదు. బయట నుంచి ఈ-బైక్ విడిభాగాలు తీసుకొచ్చినట్లు వాటిపై 18 శాతం జీఎస్టీ చెల్లించినట్లు ఇన్‌వాయిస్‌లు సృష్టించారు. ఆ విడిభాగాలను అసెంబుల్ చేసి 5 శాతం జీఎస్టీతో ఈబైక్‌లు అమ్మినట్లు బిల్లులు అప్‌లోడ్ చేశారు. విడిభాగాల విలువపై చెల్లించిన 18 శాతం జీఎస్టీలో కేంద్ర నిబంధన ప్రకారం 13 శాతం రాయితీ పొందారు. రూపాయి పెట్టుబడి పెట్టకుండా ప్రభుత్వ సొమ్మును దోచేసిన అక్రమార్కులు అధికారులకు అడిగినంత కమిషన్ ఇచ్చారు. కోటి రూపాయిలు రీఫండ్ ఇస్తే రూ. 40 లక్షల నుంచి రూ. 50 లక్షల వరకు అధికారులు కమిషన్లు తీసుకున్నట్లు అభియోగాలు ఉన్నాయి.

## భానుడి భగభగలు

జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతోంది. జోగులాంగ గద్వాల్, నారాయణపేట, వనపర్తి, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్, ఆదిలాబాద్, జగిత్యాల, నిర్మల్, నిజామాబాద్, సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. సింగరేణి ప్రాంతాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఖమ్మం జిల్లాలో గరిష్టంగా 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో కూడా అదే స్థాయిలో టెంపరేచర్లు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. మిగతా జిల్లాలతో పోలిస్తే హైదరాబాద్ కాస్త తక్కువగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హైదరాబాద్ లో 45 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది.తెలంగాణ వ్యాప్తంగా జిల్లాల్లో 41 నుంచి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని ఐఎండీ తెలిపింది. కరీంనగర్ జిల్లాలో వడ దెబ్బతో ప్రభుత్వ అధికారి మృతి చెందారు. దీంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉదయం 11 గంటల తర్వాత బయటకు రావొద్దని కోరుతున్నారు. సాయంత్రం 4 గంటల తర్వాత బయటకు వెళ్లాలని సూచిస్తున్నారు. అవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని చెబుతున్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. వడ గాలుల వల్ల గాలిలో తేమ శాతం వేడి పెరుగుతున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఉష్ణోగ్రతలు పెరగడానికి ప్రధానంగా చెట్ల నరికివేత, కాలుష్యం పెరగడం, అర్బనైజేషన్ పెరగడం కారణమని వివరిస్తున్నారు.

## అమిత్ షాపై కేసు నమోదు

చిన్న పిల్లలతో ప్రచారం చేయించారనే పీసీసీ వైస్ ప్రెసిడెంట్ జి.నిరంజన్ ఎన్నికల ప్రధాన అధికారికి మెయిల్ ద్వారా ఫిర్యాదు చేశారు.

### - ఇదీ జరిగింది

ఈ నెల 1వ తేదీన (బుధవారం) బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలత పాతబస్తీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ క్యాంపెయిన్ లో ఆమె తరఫున కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రచారం నిర్వహించారు. అయితే, మాధవీలత మాట్లాడే సమయంలో కొంతమంది చిన్నారులను అమిత్ షా తన వద్దకు రమ్మంటూ సైగ చేశారు. దీంతో వారు అమిత్ షా వద్దకు వెళ్లారు. ఆ సమయంలో ఓ చిన్నారి చేతిలోని బ్యానర్ పై కమలం పువ్వు గుర్తు ఉందని ఇద్దరు చిన్నారుల చేతుల్లో 'ఆప్ కీ బార్ 400 సీట్స్' అంటూ రాసి ఉందని పీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఎన్నికల అధికారికి తన ఫిర్యాదులో వివరించారు. ఎన్నికల నిబంధనలను బీజేపీ పట్టించుకోలేదని.. చిన్నారులతో ప్రచారం చేయించారని కంప్లైంట్ ఇచ్చారు. దీనిపై స్పందించిన ఎన్నికల సంఘం జరిగిన ఘటనపై విచారణ జరిపించాలని హైదరాబాద్ సీపీని ఆదేశించింది. దీంతో సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి.. సౌత్ జోన్ డీసీపీ స్నేహ మెహారాకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు విచారణ చేసిన మొఘల్ పురా పోలీసులు విచారించి క్రైం నెంబర్ 77/2024 సెక్షన్ 188 ఐపీసీ కింద అమిత్ షాపై కేసు నమోదు చేశారు. ఏ1గా యమాన్ సింగ్, ఏ2గా హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాధవీలత, ఏ3గా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా. ఏ4గా రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి, ఏ5గా ఎమ్మెల్యే రాజాసింగ్ పై పోలీసులు కేసు నమోదు చేశారు.

### రాజాసింగ్ ఆగ్రహం

అయితే, పోలీసులు తమపై కేసు నమోదు చేయడంపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. మద్యం పంపిణీ చేస్తోన్న కాంగ్రెస్ నేతలపై ఇప్పటివరకూ ఎన్ని కేసులు నమోదు చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నేత ఫిర్యాదు మేరకు తమపై కేసు నమోదు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జగన్ కు ప్యాలెస్లు, పేదలకు పూరిళ్లా.?

వివరించారు. నన్ను, పవన్ కల్యాణ్ ను ఎన్నో ఇబ్బందులు పెట్టారు వాటన్నింటినీ మేం అధిగమించింది మీ బిడ్డల కోసమే అని చంద్రబాబు స్పష్టం చేశారు. "నేను గత ఎన్నికలప్పుడు ఒక మాట చెప్పాను. ఒక్క చాన్స్ అని కరెంటు తీగలను పట్టుకుంటే షాక్ కొడుతుందని చెప్పానా, లేదా? కొట్టిందా, లేదా ఇప్పుడు? ఆనాడు చేతులెత్తి జోడించి మరీ చెప్పాను, మీరు నా మాట వినలేదు. పెద్ద సైకో తాడేపల్లి ప్యాలెస్ లో ఉంటే, ఇక్కడ కాకినాడలో ఒక సైకో తయారయ్యాడు. బందిపోట్లను మించిపోయారు.కాకినాడ అంటే నాకు చాలా అభిమానం. నేను మెచ్చిన నగరం ఈ కాకినాడ. చిన్నప్పుడు మేం కాకినాడ గురించి వినేవాళ్లం ఆ తర్వాత స్వయంగా చూశాను. ఆపై కాకినాడ అభివృద్ధికి పాటుపడ్డాను. బ్రిటీష్ పాలన కాలం నుంచి స్ట్రెయిట్ రోడ్లు ఉండే ఏకైక నగరం కాకినాడ. కేంద్రం సహకారంతో స్మార్ట్ సిటీగా చేయాలని సంకల్పించిన తర్వాత ఇక్కడికి అనేకసార్లు వచ్చాను. ఇక్కడ ఏవిధంగా సుందరీకరణ చేశానో మీరే చూశారు. అలాంటి కాకినాడ ఇప్పుడు గంజాయి కేంద్రంగా, డ్రగ్స్ క్యాపిటల్ గా తయారైంది. దొంగ బియ్యం రవాణా కేంద్రంగా తయారైంది. అన్ని రకాల దోపిడీలతో పాటు పేకాట కూడా ఈ పెద్దమనిషికే కావాలి. ఈయన మామూలు వ్యక్తి కాదు జగన్ మోహన్ రెడ్డి బినామీ. ఆయన ఆస్తులు ఈయన పేరుతోనే ఉన్నాయి. ఈయనొక దొంగ, ఆయనొక గజదొంగ. ఇక్కడుండే ఎమ్మెల్యే చాలా మంచివాడంట. ఇలాంటి వాడ్ని తీసుకెళ్లి మ్యూజియంలో పెట్టాలి. ఈ నగరాన్ని నాశనం చేసినవాడ్ని బొంద పెట్టాలి, బంగాళాఖాతంలో కలిపేయాలి. సైకో అధికారంలోకి వచ్చి అమరావతిని నాశనం చేశాడు. పోలవరంను గోదావరిలో కలిపేశాడు. పరిశ్రమలను తరిమేశాడు. ఊరికొక సైకోను తయారు చేసి ప్రజల భవిష్యత్తును కాలరాశాడు.తూర్పు గోదావరి జిల్లా అంటే ప్రశాంతతకు మారు పేరు. ఇక్కడి ప్రజలు ఎప్పుడూ కూడా పౌరుషంగా మాట్లాడరు. ఎంతో మర్యాద ఇచ్చే మనుషులు ఇక్కడివాళ్లు. ఎవరైనా మంచి నీళ్లు అడిగితే కొబ్బరి నీళ్లు ఇచ్చే సంస్కృతి మీది. ఈ ఐదేళ్లలో ఏం జరిగింది? రౌడీయిజం వచ్చిందా, లేదా? నేరాలు పెరిగాయా, లేదా? గంజాయి వచ్చిందా, లేదా? ఏంటీ అరాచకం.? పవిత్రమైన గోదావరి సాక్షిగా చెబుతున్నా ఈ దుర్మార్గులు వచ్చి జిల్లాను మరో పులివెందులగా మార్చాలనుకుంటే వదిలిపెడతామా? ఇక్కడుండే ఎమ్మెల్యేకి ఎంత కొవ్వెక్కిందంటే పవన్ కల్యాణ్ కే సవాల్ విసురుతాడు. పవన్ కాలి గోటికి సరిపోని నువ్వు ఆయన గురించి లెక్కలేకుండా మాట్లాడతావా? ఖబడ్దార్ ఎవరితో పెట్టుకుంటున్నావో గుర్తుపెట్టుకో! దోపిడీ చేయడమంత ఈజీ కాదు నిన్ను నువ్వు కాపాడుకోవడం! రౌడీలను నిర్దాక్షిణంగా అణచివేసిన పార్టీ టీడీపీ. నా మిత్రుడు పవన్ కల్యాణ్ నిజజీవితంలో కూడా గబ్బర్ సింగ్. అందుకే మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గరపెట్టుకోండి. రాష్ట్రాన్ని దోపిడీ చేసి ఎక్కడిక్కడ కొవ్వెక్కి, డబ్బు మదంతో విర్రవీగే పరిస్థితికి వచ్చారు. ఇలాంటి వాళ్లకు కళ్లెం వేసే బాధ్యత మాది. మాది ప్రజా మేనిఫెస్టో జగన్ వి నకిలీ నవరత్నాలు. ప్రజా మేనిఫెస్టో గలగలలాడుతుంటే జగన్ మేనిఫెస్టో వెలవెలపోయింది. మా మేనిఫెస్టో పట్ల ప్రజల్లో ఎక్కడికి వెళ్లినా ఒక నమ్మకం వచ్చింది. అటు కేంద్రంలో మోదీ గ్యారెంటీ కూడా ఇచ్చారు. కేంద్రం పథకాలను కూడా అనుసంధానం చేసుకుని రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం" అని చంద్రబాబు వివరించారు.

## చెరో 8 సీట్లు పంచుకునేలా బీజేపీ, కాంగ్రెస్ ఒప్పందం

కాంగ్రెస్ బాండు పేపర్ బౌన్స్ అయింది. అందుకు శిక్ష వేయాలని ప్రజలను నిర్ణయించారన్నారు. అప్పుడు ప్రామిస్‌లు ఇప్పుడు దేవుళ్లపై ప్రామిస్‌లు. హామీలు అమలు కావడడం లేదంటే చెప్పుతో కొట్టాలని దూషిస్తున్నారని మండిపడ్డారు. ఢిల్లీకి మూటలు పంపడంలో ఉన్న శ్రద్ధ హామీల అమలుపై పరిపాలనపై లేదన్నారు. రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌ను, ఆయన సీనియారిటీని గౌరవించకుండా రేవంత్ కళ్లు పీకుతా, పేగులు మెడలో వేసుకుంటా అని దుర్భాషలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పరిపాలన వికేంద్రీకణ కోసం ఏర్పాటు చేసిన జిల్లాలను రద్దు చేస్తానంటున్నాడు. ఇది ముందుకు పోవడమా, వెనక్కి పోవడమా? అని ప్రశ్నించారు.

### పరిపాలన లేదు, పగ, ప్రతీకారాలే

రాష్ట్రంలో పరిపాలన లేదు, పగ ప్రతీకారాలు కనిపిస్తున్నాయని విమర్శించారు. ప్రజాపాలనలో 3 లక్షల యాభైవేల దరఖాస్తులు వచ్చాయి. ఎన్ని పరిష్కరించారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేకమని మేనిఫెస్టోలో పెట్టిన కాంగ్రెస్ వాటినే ప్రోత్సహిస్తోందన్నారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడుకోడానికి బీఆర్ఎస్ గెలవాలని ప్రజలు కోరుకుంటున్నారారని జోస్యం చెప్పారు. బీజేపీ తెలంగాణకు చేసిందేమీ లేదు. దేశవ్యాప్తంగా 157 మెడికల్, నర్సింగ్ కాలేజీలు ఇస్తే రాష్ట్రానికి ఒక్కట ఇవ్వలేదన్నారు. కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు, నవోదయ స్కూళు ఇవ్వలేదు. వడ్లు కొనాలంటే నూకలు తినండి అని కేంద్ర మంత్రులు అన్నారని గుర్తు చేశారు. కేసీఆర్ తెలంగాణను దక్షిణ భారత ధాన్యాగారంగా మార్చితే వడ్లు కొనకుండా వివక్ష చూపారని.. తెలంగాణకు ఏమీ ఇవ్వని బీజేపీ ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు.

### బీజేపీ ఎవరికీ మేలు చేయలేదు

ఎస్సీ, ఎస్టీ, విద్యార్థులు, నిరుద్యోగులు,మహిళలు ఏ ఒక్క వర్గానికీ బీజేపీ మేలు చేయలేదు. కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా, రైతులకు ఉచిత కరెంటు, మెడికల్ కాలేజీలు, కొత్త జిల్లాలు, కేసీఆర్ కింట్, మంచినీళ్లు, తాగు నీళ్లు ఇచ్చిందని గుర్తు చేశారు. నల్లచట్టాలు తెచ్చి లాఠీచార్జి చేసి, బాష్పవాయువు ప్రయోగించి 700 మంది రైతులను పొట్టనబెట్టుకుంది. స్వామినాథన్ సిఫార్సులను అమలు చేస్తామని చెప్పి మోసం చేసిందని ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పారుగాని బిల్లు పెట్టలేదన్నారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచి ప్రజలను ఇబ్బంది పెట్టిందని స్పష్టం చేశారు.

### కేసీఆర్ కంటే ధార్మికుడు ఉన్నారా.?

భక్తి ధార్మికం గురించి మాట్లాడుతున్నారు. కేసీఆర్ కంటే ధార్మికుడు మరొకరున్నారా అని హరీష్ ప్రశ్నించారు. అద్భుతంగా యాదాద్రి కట్టింది కేసీఆర్. ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలకు కొరత రాకుండా చూశారు. ఆధ్యాత్మికంలో ఆయన బీజేపీకంటే రెండు అడుగులు ముందు ఉన్నారన్నారు. కేసీఆర్ బస్సుయాత్రకు ప్రజల్లో ఆదరణ లభిస్తోంది. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కంటే బీఆర్ఎస్‌కే ఎక్కువ వస్తాయని జోస్యం చెప్పారు. నిశ్శబ్ద విప్లవం రాష్ట్రంలో వస్తుంది. రివర్స్ గేర్లో పోతున్న కాంగ్రెస్ నుంచి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రాష్ట్రం దివాలా తీసిందనే ముఖ్యమంత్రే చెబితే పెట్టుబులు వస్తాయా.? అని ప్రశ్నించారు.

### రేవంత్ మాటల వల్ల రియల్ ఎస్టేట్ డౌన్

రేవంత్ మాటల వల్ల రియిల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గింది. పరిశ్రమలు ఇబ్బందుల పడుతున్నారు. కేసీఆర్ హయాంలో నీళ్లు , కరెంటు పుష్కలంగా ఉండంతో ఇతర రాష్ట్రాల నుంచి పెట్టుబడులు వచ్చాయి. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. మీకు పాలన చేతకాక రాష్ట్రాన్నివెనక్కి తీసుకెళ్తున్నారు. గత ప్రభుత్వంపై బురదచల్లుతూ రాష్ట్రం పరువు తీస్తున్నారు. రేవంత్ బీజేపీలో చేరతారని అర్వింద్, మహేశ్వర్ రెడ్డి అంటున్నారు. దీన్ని రేవత్ ఎందుకు ఖండించడం లేదు.
కవిత అరెస్ట్ కాలేదు కనుక బీజేపీ బీఆర్ఎస్ ఒకటని అబద్ధాలు చెప్పి మైనారిటీ ఓట్లు సంపాదించుకున్నారని విమర్శఇంచారు. ఇప్పుడు కవిత అరెస్టయ్యారు, కుక్కక్కయితే ఎందుకు అరెస్ట్ అవుతారన ప్రశ్నంచారు. రేవంత్ మైనారిటీలను మోసం చేస్తున్నారు. కేబినెట్లో మైనారిటీని తీసుకోలేదు. రంజాన్ తోఫా నిలిపేశారు. ఇమామ్ వేతనాలు రావడం లేదు. రేవంత్ మోదీని బడే బాయ్ అంటూ ఆశీర్వాదాలు కోరుతున్నారు. బీఆర్ఎస్ అన్ని వర్గాల పార్టీ. మైనారిటీలకు అన్యాయం జరిగితే పోరాడుతుంది. హిందూ ముస్లింలను రెండు కళ్లా చూసే పార్టీ బీఆర్ఎస్. బీఆర్ఎస్‌ను ఆదరించాలని ముస్లింలను, క్రైస్తవులను ఇతర మైనారిటీలను కోరుతున్నానన్నారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వచ్చే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడం బీఆర్ఎస్ తోనే సాధ్యమని హరీష్ రావు స్పష్టం చేశారు.

## జగన్ మానసిక స్థితి గురించి భయమేస్తోంది

జగన్‌కు తన బొమ్మ కనిపిస్తోందో లేక చంద్రబాబు బొమ్మ కనిపిస్తుందో చూసుకోవాలని ఎద్దేవా చేశారు. "జగన్ మోహన్ రెడ్డి గారు ఒక భ్రమలో ఉన్నట్లుగా అనిపిస్తోంది. షర్మిల చంద్రబాబుతో చేతులు కలిపిందట, సునీత చంద్రబాబుతో చేతులు కలిపిందట. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా చంద్రబాబు మాటే వింటారట. ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ పొత్తు పెట్టుకోవడానికి కూడా చంద్రబాబే కారణమట. జగన్ చంద్రబాబును ఎంత పవర్ ఫుల్?గా ఊహించుకుంటున్నాడో దీనితో అర్థమవుతోంది." అని షర్మిల అన్నారు."జగన్ మెంటల్ స్టేటస్ గురించి నాకు భయమేస్తోంది. అబ్సెషన్ లాగా అనిపిస్తోంది. ఏం జరిగినా చంద్రబాబే కారణమట. జగన్ గారూ మీరు అద్దంలో ముఖం చూసుకుంటే మీ ముఖం కనిపిస్తోందా చంద్రబాబు ముఖం కనిపిస్తోందా? ఒకసారి పరిశీలన చేసుకోండి. మీకు ఎందుకు ఇంతగా చంద్రబాబు పిచ్చిపట్టిందో జనాలకు సమాధానం చెప్పండి." అని షర్మిల ప్రశ్నించారు. "సునీత న్యాయం కోసం కొట్లాడుతుంటే మీరు చెప్పాల్సిన సమాధానాలు చెప్పడం లేదు. చంద్రబాబుతో చేతులు కలిపామని అంటున్నారు. వివేకాను దారుణంగా చంపితే హార్ట్ ఎటాక్ అని ఎందుకు ప్రచారం చేశారు? చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో వైఎస్ వివేకా హత్యపై సీబీఐ విచారణ అడిగిన మీరు మీరు అధికారంలోకి వచ్చాకా ఎందుకు వద్దన్నారు? వీటికి సమాధానాలు ఎందుకు చెప్పడం లేదు. హత్య కేసులో నిందితుడిగా ఉన్న వైఎస్ అవినాష్ రెడ్డికి ఎందుకు టికెట్ ఇచ్చారు" అని షర్మిల ప్రశ్నించారు. తాను ఒక్కసారి మాత్రమే చంద్రబాబును కలిశానన్న వైఎస్ షర్మిల తన కుమారుడి పెళ్లికి పిలవడానికి మాత్రమే కలిశానని చెప్పారు. అప్పట్లో వైఎస్ఆర్ కూడా చంద్రబాబును పెళ్లికి పిలిచారన్న షర్మిల అదే స్ఫూర్తితోనే తాను చంద్రబాబును పిలవడానికి వెళ్లినట్లు చెప్పారు. ఏ రోజూ తాను ఐదునిమిషాలు కూడా చంద్రబాబుతో మాట్లాడలేదని చెప్పుకొచ్చారు.నేను చంద్రబాబు చెప్తే నీకోసం 3200 కిలోమీటర్లు పాదయాత్ర చేశానా.? బై బై బాబు అనే క్యాంపెయిన్ చేశానా అని ప్రశ్నించారు. తాను వైఎస్ఆర్ బిడ్డనని, ఎవరి చెప్పుచేతల్లో ఉండే రకం కాదని షర్మిల అన్నారు.

## కేసీఆర్ కేంద్రంలో ఏం సంకీర్ణంలో చేరతారు.?

మాట్లాడుతూ రిజర్వేషన్లు రద్దు చేస్తామన్న వారిని చెప్పుతో కొట్టాలని బీజేపీ నేతలు చెబుతున్నారని కానీ వారి పార్టీ నేత దుష్యంత్ ఈ వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. ఇప్పుడు ఎవరిని చెప్పుతో కొట్టాలో వారు చెప్పాలని నిలదీశారు. ఇప్పుడు కిషన్ రెడ్డిని కొట్టాలా? సంజయ్‌ని కొట్టాలా? లేక అలా అన్నవాడిని కొట్టాలా? అని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కూ రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. తాము ఇప్పటి వరకు 65 లక్షల మందికి రైతు భరోసా ఇచ్చామని... ఈ నెల 8వ తేదీలోగా మిగిలిన బకాయిలు చెల్లించే బాధ్యత కూడా మాదే అన్నారు. మే 9వ తేదీ రోజున ఒక్క రైతుకు బకాయి ఉన్నా అమరవీరుల స్థూపం వద్ద తాను ముక్కు నేలకు రాస్తానన్నారు. ఒకవేళ అందరికీ అందితే కేసీఆర్ క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాస్తారా? అని సవాల్ చేశారు. కేంద్రంలో రెండు సంకీర్ణాలు ఉన్నాయని కేసీఆర్ ఎందులో చేరుతారో చెప్పాలని నిలదీశారు. దేశ రాజకీయాలకు ఖమ్మం దిక్సూచి అన్నారు. కేసీఆర్ తమ కూటమిలో చేరుతానని చెప్పినా చేర్చుకునేది లేదని ఆయన బీజేపీ సంకీర్ణంలోనే చేరుతారని జోస్యం చెప్పారు. అనేక బిల్లులకు బీజేపీకి కేసీఆర్ మద్దతిచ్చారన్నారు.ఈ నెల 9వ తేదీలోగా ఆసరా పెన్షన్లు కూడా ఇస్తామన్నారు. పంద్రాగస్ట్ లోగా రుణమాఫీ చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిచే లోక్ సభ స్థానాల్లో ఖమ్మం ఒకటి అన్నారు. పోరాటాల గడ్డగా ఖమ్మం జిల్లాకు పేరు ఉందన్నారు. 1996 ఉద్యమం ఖమ్మం జిల్లా పాల్వంచ నుంచే మొదలైందన్నారు. ఖమ్మం ప్రజలు ప్రారంభించిన పోరాటం వల్లే తెలంగాణ వచ్చిందన్నారు. కేసీఆర్ వైఖరిని ఖమ్మం జిల్లా ప్రజలు ముందే పసిగట్టారని వ్యాఖ్యానించారు. అందుకే తెలంగాణ సాధించిన తర్వాత 2014, 2019, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని దూరం పెట్టారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కాంగ్రెస్ పార్టీని అడ్డుకునే కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. గత ఏడాది సెమీ ఫైనల్స్‌లో బీఆర్ఎస్‌ను ఓడించామని, ఈ నెల 13న జరిగే ఫైనల్స్‌లో విజయం మనదేనని ధీమా వ్యక్తం చేశారు. ఆ రోజున జరిగే పోలింగ్‌లో మనం గుజరాత్ టీంను ఓడించాల్సి ఉందన్నారు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీజేపీలో చేరతారని తాము మొదటి నుంచీ చెబుతున్నామని కేంద్రంలో బీజేపీ చేసిన అన్ని చట్టాలకు బీఆర్ఎస్ మద్దతిచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రంలోని ఏ సంకీర్ణంలో చేరతారో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం భద్రాద్రి కొత్తగూడెం సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కేసీఆర్ పై విమర్శలు గుప్పించారు. 'కాంగ్రెస్ ను అడ్డుకునేందుకు ఆ 2 పార్టీలు కలిసి కుట్రలు చేస్తున్నాయి. రైతు భరోసా ఆగిపోయిందని కేసీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారు. రైతు భరోసా కింద ఇప్పటికే 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేశాం. మిగిలిన రైతులకు ఈ నెల 8వ తేదీలోపు నగదు డిపాజిట్ చేస్తాం. ఈ నెల 9 లోగా ఒక్క రైతుకైనా బకాయి ఉంటే అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాసి క్షమాపణ చెబుతా. ఆ రోజున అమరవీరుల స్థూపం వద్ద చర్చ పెడదాం. ఒకవేళ అందరికీ రైతు భరోసా నిధులు పడితే నీ ముక్కు నేలకు రాస్తావా.?.' అంటూ కేసీఆర్ కు సవాల్ విసిరారు. ఆగస్ట్ 15లోగా రైతు రుణమాఫీ అమలు చేసి హరీష్ రావు నోరు మూయిస్తామని అన్నారు.

### ప్రజలు అదే కోరుకుంటున్నారు

రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గుజరాత్ ను ఓడిద్దాం.. తెలంగాణను గెలిపించుకుందాం రండి అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. 'పోరాటాల్లో ఖమ్మం జిల్లాది ప్రత్యేక స్థానం. 1969 తెలంగాణ ఉద్యమం ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభం అయ్యింది. కేసీఆర్ వైఖరిని ప్రజలు ముందే పసిగట్టారు. అందుకే 2014, 19, 23ల్లో బీఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ కు పట్టం కట్టారు. ఇక్కడి ప్రజలు చైతన్యవంతులు. ముందుచూపు ఎక్కువ. తెలంగాణకు పదేళ్ల పాటు ద్రోహం చేసిన పార్టీ బీజేపీ. ఈ పదేళ్లలో రాష్ట్రానికి ఒక్కటైనా ఇచ్చారా.?. రాజ్యాంగాన్ని మారుస్తామని ఆ పార్టీ జాతీయ ప్రధాని కార్యదర్శి చెప్పారు. రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకునేందుకు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి. హస్తం పార్టీ అధికారంలోకి వస్తేనే రిజర్వేషన్లు పెరుగుతాయి. తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిన కాషాయ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం. సెమీ ఫైనల్స్ లో బీఆర్ఎస్ ను ఓడించాం. ఇక రానున్న ఫైనల్స్ లో బీజేపీని ఓడించి ఛాంపియన్ షిప్ గెలవాలి.' అని రేవంత్ పిలుపునిచ్చారు.

### అప్పుల రాష్ట్రాన్ని ఇచ్చారు

మాజీ సీఎం కేసీఆర్ రూ.7 లక్షల కోట్లతో అప్పుల రాష్ట్రాన్ని తమకు అప్పగించారని సీఎం రేవంత్ మండిపడ్డారు. భట్టి విక్రమార్క గట్టి వ్యక్తి కనుకే రైతు బంధు, ఇతర సంక్షేమ పథకాలకు నిధులు సర్దుతున్నారని చెప్పారు. తమ హయాంలో అన్ని వర్గాల ఉద్యోగులకు ప్రతీ నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నట్లు సీఎం స్పష్టం చేశారు. కాంగ్రెస్ ను గెలిపించేందుకు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## వైద్యుల సమస్యల పరిష్కారానికి
# కృషి చేస్తాం

**- మాజీ మంత్రి ఎం ఎం డి ఫరూక్, డాక్టర్ బైరెడ్డి శబరి.**

**నంద్యాల** నంద్యాల వైద్యుల ఆత్మీయ సమావేశం స్థానిక సూరజ్ గ్రాండ్ హోటల్ సమావేశ భవనంలో డాక్టర్ ఖలీల్ సోహెల్ నిర్వహణలో నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ వైద్యుల విభాగం అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థి ఎన్ .ఎం .డి .ఫరూక్, నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ రవి కృష్ణ, రాష్ట్ర దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ బాబన్ అతిధులుగా పాల్గొని ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో వైద్యుల సమస్యలను గురించి డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన్ రెడ్డి వివరించారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ద్వారా చొరవ చూపించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎన్.ఎం.డి. ఫరూక్, డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వైద్యుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రితో మాట్లాడి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఐఎంఏ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు.

భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రుల దగ్గర ఏదైనా సమస్యలు ఏర్పడితే వారికి అండగా నిలుస్తామని చెప్పారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి సాధారణ ప్రజలతో పాటు వైద్యులు కూడా ఆందోళన చెందుతున్నారని, తెలుగుదేశం , జనసేన పార్టీల ప్రజా గళం మేనిఫెస్టోలో రద్దు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ,డాక్టర్ సహదేవుడు, డాక్టర్ ఆదినారాయణ, డాక్టర్ నాగేశ్వరరావు ,డాక్టర్ శివ చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.నంద్యాల ప్రాంత వైద్యులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# వినోదాత్మకంగా సాగిన
# ఆ ఒక్కటీ అడక్కు




ఇటు కామెడీ, అటు సీరియస్ కథలతో అలరించే హీరో అల్లరి నరేష్. కొన్నాళ్ళుగా సీరియస్ కథపై దృష్టి పెట్టిన ఆయన.. తనకు గుర్తింపు తీసుకొచ్చిన కామెడీ జోనర్ లో 'ఆ ఒక్కటీ అడక్కు'తో ఇప్పుడు ప్రేక్షకులు ముందుకు వచ్చారు. మల్లి అంకం ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు. టీజర్, ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. ఈ సినిమా కోసం ఈవీవీ క్లాసిక్ టైటిల్ ని వాడుకోవడం మరో విశేషం.గణపతి అలియాస్ గణ (అల్లరి నరేష్) సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అధికారి. జీవితంలో స్థిరపడినప్పటికీ తనకి ఇంకా పెళ్లి కాదు. సంబంధాలు వచ్చినట్టే వచ్చి రిజెక్ట్ అవుతుంటాయి. తన తమ్ముడికి కూడా పెళ్లయిపోయింది. కానీ తాను పెళ్లి కోసం ప్రయత్నాలు చేస్తూనే వుంటాడు. చివరి ప్రయత్నంగా హ్యాపీ మాట్రిమోనీని సంప్రదిస్తాడు. అక్కడివారు చూపిన మ్యాచ్ లో గుణకి సిద్ధి (ఫరియా అబ్దుల్లా)తో పరిచయం అవుతుంది. తొలి చూపులోనే బాగా నచ్చుతుంది. కానీ సిద్ధికి మాత్రం తనకు ఇంకా తొమ్మిది ఆప్షన్స్ వున్నాయని, అవన్నీ చూశాకే ఒక నిర్ణయానికి వస్తానని గుణని వెయిటింగ్ లిస్టు లో పెట్టేస్తుంది. మరి సిద్ధి, గుణతో పెళ్ళికి అంగీకరించిందా? అసలు సిద్ది ఎవరు ? జీవితంలో సెటిల్ అయిపప్పటికీ గణకి వివాహం ఎందుకు ఆలస్యం అవుతుంది ? చివరికి గణ పెళ్లి చేసుకున్నాడా లేదా ? అనేది మిగతా కథ. పెళ్లి అనేది ఒక ఎమోషనల్ బాండ్.

ఈ ఎమోషన్ ని క్యాష్ చేసుకొని కొన్ని మ్యాట్రీమోనీ కంపెనీలు ఎలాంటి మోసాలకు పాల్పడుతున్నాయి. పెళ్లి విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండలానే అంశాలని వినోదాత్మకంగా చెబుతూనే మంచి సందేశం ఇచ్చిన చిత్రమిది. గణ పెళ్లి చూపులతో మొదలైన కథ ఆహ్లాదకరమైన నవ్వులు పంచుతూ ముందుకు సాగుతుంది. గణ మాట్రిమోనీలో జాయిన్ అవ్వడం, అక్కడ స్కీములు, హీరోయిన్ పరిచయం, ఇవన్నీ హిలేరియస్ గా ముందుకు సాగుతాయి. ఇంటర్వెల్ కు ముందు వచ్చిన ట్విస్ట్ బావుంది. సెకెండ్ హాఫ్ లో మాట్రిమోనీ పేరుతో జరుగుతున్న మోసాలు ఒకొక్కటీ వెలుగులోకి తీసుకురావడం, హీరో, హీరోయిన్ ఎమోషన్స్, చివర్లో కోర్ట్ రూమ్ డ్రామా ఇవన్నీ ప్రేక్షకులకు వినోదం పంచుతూనే ఆలోజింపచేసేలా వుంటాయి. గణ పాత్రలో నరేష్ లుక్ కొత్తగా హుందాగా వుంటుంది. కామెడీ సీన్స్ లో నవ్విస్తూనే ఎమోషనల్ సీన్స్ లో హత్తుకున్నారు. ఫారియా నరేష్ కి జోడిగా యాప్ట్. అందం అభినమయంతో ఆకట్టుకుంది. నరేష్ మరదలి పాత్రలో నటించిన జామీ లివర్ నవ్వులు పంచింది. మురళీ శర్మ, అజయ్, అనీష్ కురువిల్ల, రాజీవ్ కనకాల, రఘుబాబు, గోపరాజు రమణ పరిధిమేర కనిపించారు. గౌతమి జడ్జ్ గా గెస్ట్ రోల్ పోషించారు. గోపిసుందర్ మ్యూజిక్ ఈ సినిమాకి మరో ఆకర్షణ. పాటలు కలర్ ఫుల్ గా చిత్రీకరించారు, నేపథ్య సంగీతం ఎమోషన్ ని ఎలివేట్ చేసింది. కెమరాపనితనం బావుంది. నిర్మాణ విలువలు ఉన్నతంగా వున్నాయి. అబ్బూరి రవి రాసిన మాటలు ఎమోషనల్ గా కనెక్ట్ అవుతాయి. దర్శకుడు మల్లి అంకం వినోదంతో పాటు మంచి సందేశం వున్న సినిమా ఇవ్వడం సక్సెస్ అయ్యాడు.

# నవదీప్ యేవమ్
# ఫస్ట్‌లుక్ విడుదల




యువ నటుడు నవదీప్ తన సొంత నిర్మాణ సంస్థ సి-స్పేస్ ప్రొడక్షన్స్ పతాకంపై 'యేవమ్' అనే సినిమా నిర్మిస్తున్న విషయం తెలిసిందే. చాందిని చౌదరి ప్రధాన పాత్రలో వస్తున్న ఈ చిత్రంలో వశిష్ట సింహా, జైభారత్, ఆషరెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు ప్రకాష్ దంతులూరి దర్శకత్వం వహిస్తుండగా.. నవదీప్, పవన్ గోపరాజు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి చాందిని చౌదరి ఫస్ట్ లుక్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. 'ఆడపిల్లనే! ఐతే ఏంటంట?' అంటూ పోలీసుగా సీరియస్ లుక్‌లో చాందిని ఉండగా.. మహిళా సాధికారికతను చాటి చెప్పే విధంగా చాందిని పాత్ర ఈ చిత్రంలో కనిపించనుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి మరో కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ మూవీ నుంచి అషు రెడ్డి ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. నా బాడీ సూపర్ డీలక్స్ అంటూ ఈ పోస్టర్ ఉండగా.. హారిక అనే బోల్డ్ పాత్రలో అషు రెడ్డి నటించబోతున్నట్లు తెలుస్తుంది. చాందిని చౌదరి, వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి, గోపరాజు రమణ, దేవిప్రసాద్, కల్పిత తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫర్‌క్ష్మ ఎస్వీ విశ్వేశ్వర్, సంగీతం కీర్తన శేషు, నీలేష్ మందలపు అందిస్తున్నారు. సుజనా అడుసుమిల్లి ఎడిటర్‌గా, రాజు పెన్మెత్స ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# పొలిటికల్ డ్రామాగా జితేందర్ రెడ్డి



ముదుగంటి క్రియేషన్స్ పై ముదుగంటి రవీందర్ రెడ్డి నిర్మాతగా ఉయ్యాల జంపాల, మజ్ను సినిమాలతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న విరించి వర్మ దర్శకత్వంలో పేక మేడలు సినిమాతో నిర్మాతగా బాహుబలి, ఎవరికి చెప్పొద్దు వంటి సినిమాలతో నటుడిగా పేరు తెచ్చుకున్న రాకేష్ వర్రె లీడ్ రోల్ లో నటించిన సినిమా జితేందర్ రెడ్డి 1980 కాలంలో జరిగిన వాస్తవిక సంఘటనలు ఆధారంగా పొలిటికల్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. వైశాలి రాజ్, రియా సుమన్, చత్రపతి శేఖర్, సుబ్బరాజు మరియు రవి ప్రకాష్ ఇతర ముఖ్య పాత్రలో నటించారు. గతంలో ఈ సినిమాకి సంబంధించిన టైటిల్ ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లిమ్స్, టీజర్ సినిమా పై అంచనాలను పెంచేసాయి. కాగా ఈ సినిమాకి సంబంధించిన ట్రైలర్ రిలీజ్ చేశారు. చిన్నప్పటినుండే సమాజం పట్ల అంకితభావం ఉన్న జితేందర్ రెడ్డి , సమాజానికి ఏదో ఒక మంచి చెయ్యాలి అనే భావంతో పెరుగుతాడు. ఆ లక్షణాలు జితేందర్ రెడ్డితో పాటు పెరిగి, కాలేజీ ఎలక్షన్స్ లో లీడర్ గా ఎదిగి, ఆ తరవాత పోలీసు వ్యవస్థకు దీటుగా, సమాజంలో నక్సలైట్లు చేసే దౌర్జన్యాలకు ఎదురు వెళ్తాడు, ట్రైలర్ మధ్యలో హిందుత్వం వంటి డైలాగ్ లు మరింత ఆశక్తి పెంచేలా ఉన్నాయి.1980' ఒక వ్యక్తి జీవితంలో జరిగే కాలేజీ పాలిటిక్స్, ఆ తరవాత నిజమైన రాజకీయాలు నేపథ్యంలో ఈ కథ సాగుతున్నట్టు ఉంది. మొత్తానికి కంటెంట్ మాత్రం ప్రోమిసింగ్ గా ఉంది, మే 10న 'జితేందర్ రెడ్డి విడుదల కాబోతుంది అని చిత్ర యూనిట్ ట్రైలర్ ద్వారా తెలిపారు. లవ్ స్టోరీస్ డైరెక్ట్ చేసిన విరించి వర్మ ఇలాంటి ఒక యాక్షన్ సినిమా చేసారా అంటే అస్సలు నమ్మేలా లేదు, విరించి దర్శకత్వంలో మరో కోణం ఈ జితేందర్ రెడ్డితో భయటకి వస్తుందేమో చూడాలి.




## క్యూరియాసిటీ పెంచేస్తున్న
# కుబేర

దనుష్,నాగార్జున కాంబినేషన్‌లో స్పెషాలిటీ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకక్కుతోన్న చిత్రం 'కుబేర' ఇప్పటికే విడుదల చేసిన గ్లిమ్స్ సినిమాపై విపరీతమైన క్యూరియాసిటీని పెంచేస్తుండగా తాజాగా ఈ సినిమా నుంచి ఓ అప్డేట్ ఇచ్చారు. సినిమా నుంచి కింగ్ నాగార్జున ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేయడమే కాకుండా సినిమా థీమ్‌ను వివరించేలా వీడియోను డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదల చేశారు.

వీడియోలో.. భారీ వర్షం పడుతుండగా నిండా డబ్బులతో ఉన్న కంటైనర్ల మధ్య నాగార్జున గొడుగుతో నిల్చుని కింద పడి ఉన్న రూ.500 నోట్లను కంటైనర్‌లో పెట్టడాన్ని చూయిస్తూ సినిమాపై ఆసక్తి పెరిగేలా చేశారు. ఈ 'కుబేర' సినిమా షూటింగ్ ఇప్పటికే శరవేగంగా జరుగుతుండగా ఈ సంవత్సరం దసరాకు గానీ దీపావళికి గానీ విడుదల చేయనున్నట్లు సమాచారం. పాన్ ఇండియా సినిమాగా వస్తున్న ఈ చిత్రాన్ని సునీల్ నారంగ్, పుస్కర్ రామ్‌మోహన్‌రావు నిర్మిస్తుండగా, రష్మిక మందన్న కథానాయికగా నటిస్తోంది, దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# యశ్ హీరోగా
# 'టాక్సిక్'




యశ్ హీరోగా 'టాక్సిక్' చిత్రాన్ని ప్రకటించి చాలా రోజులవుతోంది. దీనికి సంబంధించి అప్‌డేట్స్ రాకపోయినా.. తరచూ ట్రెండింగ్‌లోనే ఉంటోంది. ఇటీవల ఇందులోని హీరోయిన్ల గురించి పలు వార్తలు సోషల్ మీడియాలో వైరల్ కాగా.. తాజాగా దీని షూటింగ్‌కు సంబంధించిన ఓ అప్‌డేట్ నెట్టింట షేర్ అవుతోంది. ఇటీవలే దీని షూటింగ్ ప్రారంభించారని.. ప్రస్తుతం కర్ణాటకలో శరవేగంగా జరుగుతోన్నట్లు సమాచారం. ఈ సినిమాను కూడా 'కేజీఎఫ్' లాగా రెండు భాగాలుగా విడుదల చేయాలని భావిస్తున్నారట. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుందంటున్నారు. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర కూడా ప్రధానమైనది కావడంతో అగ్ర నటీమణులను తీసుకోవాలని చిత్రబృందం బావిస్తోంది. ఇప్పటికే ఇందులో నటించనున్నట్లు ముగ్గురు హీరోయిన్ల పేర్లు తెరపైకి వచ్చాయి. బాలీవుడ్ నటి కరీనాకపూర్, కియారా అద్వాణీ, శ్రుతి హాసన్‌లను పరిశీలిస్తున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. 'కేజీఎఫ్' లాంటి సూపర్ హిట్ చిత్రాల తర్వాత యశ్ నటిస్తోన్న చిత్రమే 'టాక్సిక్'. ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్.. అన్నది ఉపశీర్షిక. మలయాళీ నటి, దర్శకురాలు గీతూమోహన్ దాస్ దీనిని తెరకెక్కిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో భారీ బ్జడెట్‌తో కె.వి.ఎన్. ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. యాక్షన్ ప్రియులను అలరించే కథాంశంతో ఇది సిద్ధమవుతోన్నట్లు సమాచారం. 2025 ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఓటిటిలోకి వచ్చిన ఫహాద్ ఫాజిల్ మూవీ

ఇటీవల మళయాళం విడుదలై సంచలన విజయం సాధించిన అవేశం చిత్రం ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు రెడీ అయింది. పుష్ప చిత్రంలో విలన్‌గా ఆకట్టుకున్న ఫహాద్ ఫాజిల్ హీరోగా వచ్చిన ఈ సినిమా ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై కేరళలో రికార్డుల సృష్టించింది. రూ వంద కోట్లకు పైగా కలెక్షన్లు కొల్లగొట్టింది. ఈ ఏడాది ప్రేమలు, మంజమ్మల్ బాయ్స్, ది గోట్ లైఫ్ సినిమాల తర్వాత రూ.100 కోట్ల మార్క్‌ను దాటిన చిత్రంగా పేరు తెచ్చుకుంది. అంతేగాక ఫహద్ కేరీర్‌లోనే ఈ ఘనత సాధించిన మొదటి చిత్రంగా అవేశం చరిత్ర సృష్టించింది. గ్యాంగ్ స్టర్ కథకు కామెడీని, మదర్ సెంటిమెంట్‌ను జోడిస్తూ తెరకెక్కిన ఈ చిత్రం ఆద్యంతం ప్రేక్షకులను వీపరీతంగా అలరించింది.

బీటెక్ చదవడానికి కేరళ నుంచి బెంగళూరుకు వచ్చిన ఓ ముగ్గురు మిత్రులను సీనియర్లు ర్యాగింగ్ చేస్తూ ఇబ్బంది పెడుతుంటారు. దీన్ని భరించలేని ఈ ముగ్గురు ఫ్రెండ్స్ ఓ గ్యాంగ్‌స్టర్ ను కలిసి అతని సాయంతో సీనియర్లపై తిరగబడతారు. ఆ తర్వాత నుంచి ఆ గ్యాంగ్‌స్టర్‌తో కలిసిపోతారు. చివరకు ఈ ముగ్గురు మిత్రులు గ్యాంగ్‌స్టర్‌ను చంపేందుకు ఎందుకు ప్లాన్ చేశారనే ఆసక్తికరమైన పాయింట్‌తో సాగుతూ ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుంది. నటుడు ఫహాద్ ఫాజిల్ స్వయంగా సుమారు రూ. 20 కోట్లతో ఈ చిత్రాన్ని నిర్మించగా వంద కోట్లకై పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఇప్పుడు ఈ సినిమా మే 9 గురువారం నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో మలయాలంతో పాటు తెలుగు, కన్నడ, తమిళ భాషల్లోనూ స్ట్రీమింగ్‌కు తీసుకు వస్తున్నారు. గతంలో రోమాంచం వంటి సూపర్ మిట్ చిత్రాన్ని అందించిన జీతూ మాధవన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు.



# మల్కాజిగిరిలో బిజెపి గెలిచేనా.?



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** బిజెపి పార్టీ అభ్యర్థి ఉద్యమ నాయకుడు ఈటల రాజేందర్ పేరు వింటేనే బిజెపి పార్టీ నాయకుల్లో భయం కలుగుతుందని, ఈటల ఎక్కడ ఎవరికి బల్లెం దింపుతాడో అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. ఈటల రాజేందర్ పార్టీలో చేరాక బిజెపి పార్టీలో బలమైన నాయకులు పార్టీ నుంచి వరుస కట్టి మరి వెళ్లిపోయారని ఈటల రాజేందర్ ని నమ్ముకుని బిజెపి పార్టీలో చేరిన నాయకులు కూడా ఈటల రాజేందర్ కు దూరమయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. మరీ ముఖ్యంగా బిజెపి పార్టీని తెలంగాణ రాష్ట్రంలో ముందుకు తీసుకు వెళ్తున్న తరుణంలో బండి సంజయ్ లాంటి నాయకున్ని పార్టీ అధ్యక్ష పదవి నుంచి దింపడంలో ముఖ్య భూమిక పోషించాడని విమర్శలు ఈటల రాజేందర్ ఎదుర్కొంటున్నారు. తన వర్గానికి ఎవరికి ఎమ్మెల్యే టికెట్లను ఇప్పించుకోవడంలో ఈటల రాజేందర్ సహకరించలేదని, ఎంతోమంది ఈటల రాజేందర్ తో చేరిన సీనియర్ నాయకులు బిజెపి పార్టీని వదిలి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మల్కాజ్గిరి పార్లమెంటు స్థానంపై మురళీధర్ రావు, రామచంద్ర రావు, పన్నాల హరీష్ రెడ్డి, వీరేందర్ గౌడ్, మల్కా కొమరయ్య, లాంటి సీనియర్ నాయకులు మల్కాజ్గిరి పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేయాలని పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి పాటు పడ్డారు. అలాంటి నాయకులకు ఈటెల వెన్నుపోటు పొడిచి తాను టికెట్ తెచ్చుకున్నాడని తనకు మల్కాజ్గిరి పార్లమెంటు టికెట్ ఇవ్వకపోతే పార్టీలో నుంచి వెళ్ళిపోతాడు అన్న చర్చ జరగడం వల్లనే సీనియర్లకు పార్టీ నాయకులు బుజ్జగించి ఈటల రాజేందర్ కు టికెట్ ఇచ్చారన్న విమర్శలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ నాయకుడిని ముఖ్యమంత్రి చేస్తామని ఈటల రాజేందర్ ని దృష్టిలో పెట్టుకొని ప్రకటించిన కూడా పట్టుమని పది సీట్లు తెలంగాణలో బిజెపి పార్టీ సాధించ లేదంటే ఈటల రాజేందర్ కు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎంత గౌరవం ఇస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది. తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పుడు గంగపుత్రులకు ఎంతో అన్యాయం చేశాడని, మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం లో ఉన్న గంగ పుత్రులు అందరూ ఈటల రాజేందర్ కు వ్యతిరేకంగా ఉన్నారు. నియోజకవర్గ ప్రజా సమస్యలు తెలవని రాజేందర్ కు బిజెపి పార్టీ నాయకులతో సంబంధం లేవని మల్కాజిగిరి పార్లమెంట్ టిక్కెట్టు అధిష్టానం కేటాయించడంతో మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం లో ఉన్న బిజెపి సీనియర్ నాయకులు పార్టీకి దూరంగా ఉన్నారు. ప్రధానమంత్రి మోడీ, బిజెపి పార్టీ జాతీయ అధ్యక్షులు నడ్డా, రోడ్ షో నిర్వహించినప్పుడు కూడా బిజెపి పార్టీ ముఖ్య నాయకులు ఎవరు ఆ కార్యక్రమంలో పాల్గొనలేదని, పార్టీలో ఉంటూ పార్టీ నాయకులకే ఈటల వ్యతిరేకంగా పనిచేస్తున్నారని అలాంటి ఉద్యమ నాయకుడిని మల్కాజ్గిరి పార్లమెంటు స్థానం నుంచి ప్రజలు గెలిపిస్తే ఇక్కడ ఉన్న నాయకులను ఎదగనీయకుండా చేస్తాడన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. బిజెపి పార్టీ నాయకులు అంతర్ మదనములో పడ్డారని, అధిష్టానం ఇక్కడ ఉన్న నాయకుల ఎవరితో చర్చించకుండా అధిష్టానం ప్రకటించడంతో అధిష్టానం కూడా ఏమి చేయాలో తోచక మల్కాజ్గిరి నియోజకవర్గంలో మోడీ, నడ్డా, ప్రచారం నిర్వహించారని, బిజెపి పార్టీలో సీనియర్లకు జూనియర్లకు ఎవరికి పొంతన లేకపోవడంతో పార్టీలో ఎవరికి వారు యమునా తీరుగా ఉన్నారని, మల్కాజ్గిరి నియోజకవర్గంలో బిజెపి పార్టీ గెలవాలంటే సీనియర్లను కలుపుకొని పోవాలని, అలాకాకుండా ఈటల బలమైన నాయకుడు ఉద్యమ నాయకుడు అని చెప్పి కొంతమంది మాట్లాడుకోవడం సరైనది కాదని, అందరినీ కలుపుకొని పోతేనే ఇక్కడ బిజెపి పార్టీ బలపడుతుంది.

అలా కాకుండా ఈటల చరిస్మాతో మల్కాజ్గిరి లో బిజెపి జెండాను ఎగరవేస్తామంటే అది కలగానే మిగులుతుందని బిజెపి సీనియర్ నాయకులు చర్చించుకోవడం చూస్తుంటే మల్కాజ్గిరి బిజెపి పార్టీలో అంతర్ కలహం మొదలైందని చర్చ జరగడం చూస్తుంటే మల్కాజ్గిరిలో ఈటలకు ఓటమి తప్పదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఏంటీ గాడిద గుడ్డు.?

## - ఈ పదం వాడుకలోకి ఎలా వచ్చింది?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు సరికొత్త ప్రచారంతో బీజేపీని, కేంద్రంలో ఉన్న మోదీ సర్కారుపై విమర్శలు ఎక్కుపెడుతున్నారు. కేంద్ర తెలంగాణకు ఇచ్చింది ఏమీ లేదని చెప్పేందుకు సరికొత్త నినాదాన్ని అందుకున్నారు. ప్రజల్లో ఎప్పటి నుంచో ఉన్న గాడిద గుడ్డు అనే పదాన్ని తీసుకొని కేంద్రాన్ని టార్గెట్ చేశారు. ఇప్పుడు తెలంగాణలో ఈ గాడిద గుడ్డే ట్రెండింగ్ నినాదంగా మారిపోయింది.

### గాడిద గుడ్డు చుట్టు తెలంగాణ రాజకీయం

గాడిద బొమ్మ, దాని చుట్టూ గుడ్లు ఏర్పాటు చేసి ఇదే కేంద్రం ఇచ్చిందని ప్రతి సభలో రేవంత్ రెడ్డి ప్రజలకు వివరిస్తున్నారు. దాన్ని తిప్పికొట్టేందుకు బీజేపీ నేతలు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ గాడిద గుడ్డు నినాదంపై తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

### గాడిద గుడ్డు నేపథ్యం ఏంటీ.?

ఈ రాజకీయలను పక్కనబెడితే మనం కూడా చాలా సందర్భాల్లో ఈ గాడిద గుడ్డు అనే పదాన్ని వింటూ ఉంటాం. అంటూ ఉంటాం. ఎవరైనా ఏదైనా విచిత్రమైన విషయమో గొప్పగా ఏదైనా చెబితేనో గాడిద గుడ్డేం కాదు అన్నట్టు మాట్లాడుతుంటాం. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ పదం బాగా పాపులర్. పిల్లలు కూడా గాడిద గుడ్డు కంకర పూసని గాడిద గుడ్డు కంకర లడ్డు అని, గాడిద గుడ్డు కంకర పీసు అని ఇలా రకరకాల విధాలుగా ఈ పదం ప్రజల్లో నానుతోంది.

### గాడిదకు గుడ్డుకు ఏం సంబంధం.?

గాడిద పిల్లల్నే పెడుతుంది కదా మరి ఈ గాడిద గుడ్డు అనే పదం ఎలా వచ్చిందనే మనలో చాలా మందికి అనుమానం వచ్చే ఉంటుంది. గాడిద గుడ్డుకి కంకరకు ఏం సంబంధం ఆ రెండింటినీ ఎలా పొందుపరిచి వాక్యాన్ని చేశారనే డౌట్ చాలా మంది మైండ్‌లో ఈ డౌట్ తిరుగుతుంది.

### ఇంగ్లీష్ పదమేనా

ఈ గాడిద గుడ్డు పదంపై అనేక వివరణలు ప్రచారంలో ఉన్నాయి. ఇది ఇప్పటిది కాదని బ్రిటీష్ కాలం నాటి సెంటెన్స్‌గా చెబుతారు. మన దేశాన్ని వందల ఏళ్లు పాలించిన బ్రిటిషర్లు ఆంధ్రాప్రాంతంలో కూడా ఉన్నారు. ఆ టైంలో వారు చెప్పిన పదాలనే మనోళ్లు ఇలా మార్చేశారని అంటారు. ప్రపంచ యుద్ధ సమయంలో ఈ పదం వాడుకలోకి వచ్చిందని చెబుతారు. ఆ టైంలో దేవుని దయ వల్ల అంతా మంచే జరగాలని, శాంతి నెలకొనాలని బ్రిటషర్లు ప్రార్థనలు చేసే వాళ్లు. ప్రజలతో కూడా ప్రార్థనలు చేయించే వాళ్లు. అలాంటి టైంలో గాడ్ ఈజ్ ది గుడ్, క్యాన్సర్ పీస్ అంటూ సమావేశాలను ముగించేవాళ్లు. అందరితో ఆ పదాన్ని ఉచ్చరించేలా చేసే వాళ్లు.

### గాడ్ ఈజ్ ద గుడ్ పదమే గాడిద గుడ్డు అయిందా

గాడ్ ఈజ్ ద గుడ్, కాంకర్ పీస్ వాక్యాన్ని పకలలేని వాళ్లు గాడిద గుడ్డు, కాంకర్ పీస్ అంటూ చెప్పుకునే వాళ్లు. ఇది ఫన్నీగా ఉండటంతో నిత్య జీవితంలో కూడా ఏదైనా కామెడీ సమయంలో దీన్ని చెప్పే వాళ్లు. ఇలా గాడిద గుడ్డు అనే కొత్త పదానికి మన వాళ్లు కారణమయ్యారని చెబుతారు.

### రెండో వివరణ కూడా ఉంది

దీనిపై ఇంకో వివరణ కూడా ఉంది. గాడిద గుడ్డు అనే పదానికి పెద్ద చరిత్రేమీ లేదని ఇది ఓ నానుడి మాత్రమే అంటారు మరికొందరు విశ్లేషకులు.

గాడిద గుడ్డు గంగలో పాచి అనే పదం నుంచి వచ్చిందని చెబుతారు. వీలు కానిపనులు గురించి చెప్పినప్పుడు ఈ నానుడి వాడతారట. అంటే గాడిద గుడ్డు పెట్టదు నిత్యం పారే గంగలో పాచి పట్టదు ఆ పనులు కూడా జరగవు అని చెప్పేందుకు ఉదహరిస్తారని దీని అర్థం. మీరు చెప్పేవన్నీ కట్టుకథలే అని కొట్టిపారేసేందుకు తరచూ ఈ గాడిద గుడ్డు అనే పదాన్ని వినియోగిస్తారు. ఏమైనా సరే మొత్తానికి అసలు జరగని ఓ విషయాన్ని గురించి చెప్పేటప్పుడు ఇలా గాడిద గుడ్డు వాడుకులోకి వచ్చేసింది.

# రెండు నెలలుగా జీతాలు లేవు

## - మహ్మద్ రహీం. తెలంగాణ ఎన్ఎచ్ఎం పెడరేషన్ జాయింట్ సెక్రెటరీ

**రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్)** ప్రాణాలను ఫణంగా పెట్టి భయంకర రోగాలకు ఎదురొడ్డి పేద ప్రజలకు వైద్య సేవలందిస్తున్న తమకు గత రెండు నెలలుగా జీతాలు రావడం లేదని వైద్యారోగ్య శాఖ పరిధిలోని తెలంగాణ ఎన్ఎచ్ఎం పెడరేషన్ జాయింట్ సెక్రెటరీ మహ్మద్ రహీ ఆవేధన వ్యక్తం చేసారు. ఎన్నో భయంకర వైరస్ లు రోగాలతో ఆస్పత్రులకు వచ్చే రోగులను అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుతు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి వారి ప్రాణాలను కాపాడుచున్న తమను ప్రభుత్వం చిన్న చూపు చూడడం భాధకరమని విచారం వ్యక్తంచేసారు. గత ప్రభుత్వంలో నిరాధరణకు గురైన తాము కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లోనైన తమ సమస్యలు పరిష్కరించబడతాయని గంపెడాశలతో ఎదురు చూస్తున్నను నేటి వరకు ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తమ సమస్యలపై ఎన్నోసార్లు వినతి పత్రాలను సమర్పించగా అవి చెత్త బుట్ట పాలై తమ విన్నపాలు అరణ్య రోధనలుగా మారాయని, గత ప్రభుత్వం బాటలోనే కొత్త ప్రభుత్వ అడుగులు వేస్తుండడంతో తమ సమస్యల సాధన పై నీలినీడలు అలుముకున్నాయని విచారం వ్యక్తం చేసారు. ఇక ఎన్ఎచ్ఎం విభాగంలోని ఎన్.టి.ఈ.పి సిబ్బందిది మరో విషాధ గాథ. వీరికి గత పీఆర్సీ కి చెందిన 7 నెలల బకాయిలు నేటికి అందలేదు. దానికి తోడు గత 18 నెలలుగా పి.ఓ.ఎల్ డబ్బులు బకాయపడడంతో క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేయడం తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. సక్రమంగా నెల నెలకు రాని అరకొర జీతలతో కుటుంబాలను పోషించుకోవడం దుర్లభంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసారు. అలాగే ప్రజాసేవే పరమావధిగా పనిచేస్తున్న ఎన్ఎచ్ఎం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేదని, వీరికి హెల్త్ కార్డు, ఇన్సురెన్స్ వంటి కనీస సదుపాయాలను సమకూర్చడంలో ప్రభుత్వానికి మనస్సు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేసారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి తమ సమస్యలపై స్పందించి సమస్యలపై స్పందించి ఎన్ఎచ్ఎం లోపనిచేసే ఉద్యోగులకు ప్రతినెల జీతాలను ఒకటవ తేదీననే అందించి, పిఓఎల్ , గత పీఆర్సీ బకాయలను వెంటనే విడదల చేసి చిరుద్యోగుల జీవితాలలో వెలుగు నింపాలని కోరుతున్నామని అన్నారు.



# పిచ్చోడి చేతిలో రాయిలా ప్రభుత్వ పనితీరు

## - రేవంత్‌వి చిల్లర మాటలు..ఉద్దెర పనులు
## - మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు



**రాజన్న సిరిసిల్ల (ప్రశ్న న్యూస్):** తెలంగాణ ప్రభుత్వ పనితీరు పిచ్చోడి చేతిలో రాయిలా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నాలుగున్నర నెలల కాలంలో చిల్లర మాటలు.. ఉద్దెర పనులు ఇది తప్ప చేసిందేమీ లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. నిన్న సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్లకు తన ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చినప్పుడు నేను ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ఆశించింది.. ప్రభుత్వం నుంచి ఏందంటే.. నాలుగు మంచి మాటలు, చేసిన తప్పుని సరిదిద్దుకునే విధంగా మాట్లాడుతారని ఆశించాను. కానీ ఈ సీఎం వైఖరి గత నాలుగున్నర నెలలుగా చిల్లర మాటలు.. ఉద్దెర పనులు ఇది తప్ప చేసిందేమీ లేదు. ఒక పిచ్చోడి చేతిలో రాయి పెట్టినట్లు అనిపిస్తుంది. కేసీఆర్‌కు ఉల్టా పని చేసే విధంగా రేవంత్ ప్రవర్తిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలను తీసేస్తాం అంటున్నాడు రేవంత్ రెడ్డి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కొత్తగా 23 జిల్లాలను ఏర్పాటు చేశారు. కొన్ని జిల్లాలకు మహానుభావుల పేర్లు పెట్టాం. అదే విధంగా మొదట కొన్ని జిల్లాలు ఏర్పాటు చేసిన తర్వాత స్థానిక ప్రజలు, స్థానిక నాయకులు పోరాటం చేసి సాధించుకున్న జిల్లాలు ఉన్నాయి. అందులో రాజన్న సిరిసిల్ల ఒకటి. ఆనాడు రాజన్న సిరిసిల్ల జిల్లా కోసం ప్రభుత్వంపై పోరాటం చేసి సాధించుకున్నాం అని కేటీఆర్ తెలిపారు. అధికార వికేంద్రీకరణ జరిగిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వరకు అందాయి. ప్రజలకు లాభం జరిగింది. కానీ కేసీఆర్‌కు ఉల్టా చేస్తున్నారు రేవంత్ రెడ్డి. 3 వేల కోట్ల ఆర్డర్ల చీరలు ఇచ్చి చేనేతల బతుకు నిలబెట్టారు. చేనేతలకు కేసీఆర్ గౌరవాన్ని కల్పించారు. రేవంత్ వచ్చిన తర్వాత రంజాన్ తోఫా, బతుకమ్మ చీర, క్రిస్మస్ కానుక కట్ అయ్యాయి. కేసీఆర్ 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహాన్ని పెడితే దానికి రేవంత్ దండ వేయలేదు. నివాళులర్పించకుండా చేశారు.. అంబేద్కర్‌ను చెరలో పెట్టినట్టు రేవంత్ రెడ్డి అగౌరవపరిచాడు. నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. కేసీఆర్ నాయకత్వంలో ఏర్పాటైన కొత్త జిల్లాలను కచ్చితంగా కొనసాగించాలి. కొనసాగించకపోతే ప్రజా ఉద్యమం తప్పుదు. బీఆర్ఎస్ పార్టీనే నాయతక్వం వహిస్తుందని హెచ్చరిస్తున్నాం అని కేటీఆర్ తెలిపారు. పార్లమెంట్‌కు ఒక జిల్లా ఉండాలని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. మరి 33 జిల్లాల్లో ఏ జిల్లాలు కొనసాగిస్తారు.. ఏ జిల్లాలు తొలగిస్తారో స్పష్టం చేయాలి. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కరీనంరగ్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉన్నాయి. ఈ రెండింటిలో ఏది ఉంచుతారో చెప్పాలి. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో జగిత్యాల, నిజామాబాద్ ఉన్నాయి. ఈ విషయంలో కూడా స్పష్టత ఇవ్వాలి. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలు ఉన్నాయి. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలు ఉన్నాయి. వీటిలో ఏ రెండు జిల్లాలు ఎత్తేస్తారో చెప్పాలి. ఇవాళ పరిపాలన పిచ్చోడి చేతిలో రాయి ఉన్నట్లు ఉంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా వికేంద్రీకరణ చేయాలి. ఇంకా కొత్త డివిజన్లు, మండలాలు మున్సిపాలిటీలు ఏర్పాటు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇకనైనా చేసిన తప్పుకు చెంపలు వేసుకుని బుద్ధి తెచ్చుకోవాలి రేవంత్. నేతన్నల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయి. పిచ్చి వాగుడు మానుకొని నేతన్నలకు ఆర్డర్లు ఇవ్వండి.. మీకు దమ్ముంటే 6 వేల కోట్ల ఆర్డర్లు ఇవ్వు.. కాటన్ పరిశ్రమకు ఊతమిచ్చే విధంగా చేయ్. నేతన్నల ఉసురు తగిలే విధంగా దిక్కుమాలిన రాజకీయాలు చేయడం బంద్ చేయ్. ఊసరవెల్లి రంగులు మార్చినట్టు.. రేవంత్ రెడ్డి తారీఖులు మారుస్తున్నాడు. రుణమాఫీ 9వ తేదీ అన్నాడు.. ఇప్పుడేమో దేవుళ్ల మీద ఒట్లు వేస్తూ రోజుకో తేదీ అంటున్నాడు అని కేటీఆర్ విమర్శించారు.

# ఎన్నికల తరవాత బిఆర్ఎస్ కనుమరుగు

## - మరో 20 మంఇ ఎమ్మెల్యేలు చేరుతారు: ఉత్తమ్



**నల్లగొండ (ప్రశ్న న్యూస్):** ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నుంచి సుమారు 20 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని మంత్రి ఉత్తమ్ కుమర్ రెడ్డి అన్నారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత రాష్ట్రంలో బిఆర్ఎస్ కనుమరుగైపోతుందన్నారు. గత ఎన్నికల్లో 109 సీట్లు వచ్చిన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో కేవలం 39 సీట్లకు మాత్రమే పరిమితమైంది..ఇప్పటికే నలుగురు కాంగ్రెస్ పార్టీలో చేరారని చెప్పారు.

ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజేపీలకు డిపాజిట్లు కూడా దక్కబోవన్నారు ఉత్తమ్. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవదని చెప్పారు. బీజేపీ మతాల మధ్య చిచ్చు పెట్టి మతతత్వ రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తీసివేస్తారని.. కాంగ్రెస్ వస్తే జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కలిపిస్తుందన్నారు. రిజర్వేషన్లు పెంచడానికి ఎంపీగా ఉన్నప్పుడు పార్లమెంటులో చర్చించానని చెప్పారు. నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీరారెడ్డిని ఐదు లక్షల మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# కరసేవకులను దహనం చేసిన వారికి లాలూ అండ

## - సోనియా హయాంలో లాలూ తీరు దారుణం
## - బీహార్ ప్రచారంలో విమర్శలు పెంచిన ప్రధాని మోడీ

**పాట్నా (ప్రశ్న న్యూస్):** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో విపక్షాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వాగ్బాణాల జోరు పెరుగుతోంది. బీహార్‌లోని దర్భంగాలో శనివారంనాడు జరిగిన ఎన్నికల సభలో ఆర్జేడీ చీఫ్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌పై ఘాటు విమర్శలు చేశారు. 2002 గోద్రా రైలు దహనం ఘటనను ప్రస్తావిస్తూ, కరసేవకులను సజీవ దహనం చేసిన వారిని రక్షించేందుకు సోనియాగాంధీ హయాంలో లాలూ ప్రసాద్ యాదవ్ ప్రయత్నించారని ఆరోపించారు. కల్లోలిత సమయాల్లో కూడా బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడటం విపక్షాలకు ఆనవాయితీగా మారిందని ఎద్దేవా చేశారు. బుజ్జగింపు రాజకీయాల కారణంగానే బీహార్ షెహజాదా (తేజస్వి యాదవ్) తండ్రి (లాలూ) గోద్రా రైలు దహనకాండకు పాల్పడిన వారిని కాపాడే ప్రయత్నం చేశారని, సోనియాగాంధీ హయాంలో ఇది జరిగిందని ప్రధాని చెప్పారు. పశుగ్రాసం కుంభకోణంలో దోషి అయిన లాలూ అప్పుడు రైల్వే శాఖ మంత్రిగా ఉన్నారని తెలిపారు. ఆయన ఒక దర్యాప్తు కమిటీని కూడా వేశారని, గోద్రా అమానుష ఘటనకు పాల్పడినట్టు చెబుతున్న వారిపై క్రిమినల్ ఆరోపణల్లో నిజం లేదంటూ నివేదిక తెప్పించుకున్నారని, అయితే ఆ నివేదికను కోర్టు చెత్తబుట్టలో పడేసిందని మోదీ చెప్పారు. రాహుల్, తేజస్వి యాదవ్ పేర్లను ప్రధాని నేరుగా ప్రస్తావించకుండా వారిపై వ్యంగ్యోక్తులు గుప్పించారు. 'ఢిల్లీలో ఒక యువరాజు ఉన్నాడు. పాట్నాలో కూడా ఒక యువరాజు ఉన్నాడు. ఒక యువరాజు చిన్నప్పటి నుంచి ఈ దేశాన్ని తన రాజ్యంగా అనుకుంటూ ఉంటాడు. మరో యువరాజు బీహార్ తన రాజ్యం అనుకుంటాడు. ఇద్దరి రిపోర్టు కార్డులు కూడా ఒక్కటే. స్కాములు, ఆటవిక పాలన తప్ప వారి ప్రోగ్రెస్ కార్డులో ఏవీ కనిపించవు' అని మోదీ విమర్శించారు. ముస్లింలకు రిజర్వేషన్లు అంటూ రిజర్వేషన్ల అంశాన్ని 'ఇండియా' కూటమి తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. మతం పేరుతో రిజర్వేషన్లు ఉండరాదనే బాబా సాహెబ్ అంబేద్కర్, తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ అభిప్రాయాలకు భిన్నంగా కూటమి నేతలు వ్యవహరిస్తున్నారని తప్పుపట్టారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".
H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588